# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 07, ఆగష్టు 2024 | 16 పేజీలు


## కేసులు లేని ఈవీఎంల రిలీజ్



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా 16లో..

# పచ్చని చెట్లు.. మానవాళి మనుగడకి మెట్లు



2లో..

- పర్యాటక ప్రాంతాలకు జిల్లా కేంద్ర బిందువుగా ములుగు
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి: మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం రెండవ రోజు కూడా చురుకుగా సాగింది. వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండలం చాల్వాయి గ్రామం బుస్సాపూర్ రోడ్డులో గల 5వ బెటాలియన్ కాంప్యులో మంత్రి సీతక్క, లేబర్ డైరెక్టర్ ఎస్.క్రిష్ణ, ఆదిత్య, ఉపాధి మరియు శిక్షణ జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఓఎస్డీ మహేష్ బాబా సాహెబ్, గీతే, డిఎఫ్ఓ రాహుల్ కిషన్‌జాదవ్, సిఎంటి టి.అలెక్‌లతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం వ్యాస రచన ఉపన్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్స్, బహుమతులు అందజేశారు.

## ఇసుక కాంట్రాక్టర్‌ల ఇష్టారాజ్యం



2లో..

- నిబంధనలకు విరుద్ధంగా డంపింగ్
- రోడ్డు మీదనే లోడింగ్. నిత్యం ట్రాఫిక్ జామ్
- గంటలకొద్ది రోడ్డు మీదనే వాహన దారులు
- రోడ్డు ప్రమాధాల్లో ప్రాణాలు గాలికి
- ఇసుక నిల్వలను పరిశీలించిన తహశీల్ధార్

**మంగపేట , ప్రభాతవార్త:**

మంగపేట మండలంలోని ఇసుక కాంట్రాక్టర్‌లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారికి రోడ్డు ప్రక్కనే ఇసుక డంపింగ్ కొండలను తలపిస్తున్నాయి. ప్రధాన రహదారికి రెండు వైపులా ఇసుక లారీలు రోడ్డుకు నిలుపు తుండటంతో ఆరోడ్డు మీదుగా వచ్చి వెళ్ళే వాహన దారులు నరకాన్ని అనుభవిస్తున్నారు.

## వేలాడుతున్న తీగలు
## ప్రాణాలు కోల్పోతున్న రైతులు...



16లో..

## మేడిగడ్డపై డ్రోన్ ద్వారా వీడియో చిత్రీకరించిన గుర్తు తెలియని వ్యక్తి..!



16లో..

కేసు నమోదు చేసిన మహదేవపూర్ పోలీసులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

అనుమతి లేకుండా మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు గోదావరి నది ప్రవాహ ప్రాంతాన్ని డ్రోన్ ద్వారా వీడియో చిత్రీకరించిన ఓ గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.













# పచ్చని చెట్లు.. మానవాళి మనుగడకి మెట్లు



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న జిల్లా అని, జిల్లాలో 100 కిలోమీటర్ల మేర గోదావరి నది పరవళ్ళతో ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉందని అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పచ్చదనంగా ఉంటేనే జీవన ప్రమాణాలు పోరుగుతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కనలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని మంత్రి తెలిపారు.చెట్లను ఎక్కువగా పెంచడం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిపై పడే అవకాశం ఉండదు. కాబట్టి భూగర్భ జలాలు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో కుంటలు చెరువుల పరిసర ప్రాంతాలలో చెట్ల పెంపకం చేపట్టాలని సూచించారు. ఒక ప్రణాళిక బద్దంగా చెట్ల పెంపకం జరిగేలా చూడాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌ను కోరారు.

### స్వచ్ఛదనం – పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య :

స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ జిల్లా ప్రత్యేక అధికారి క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటడం జరుగుతుందని నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. గోవిందరావుపేట మండలం చల్వాయిలోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామంలను ఆకస్మిక తనిఖి చేశారు. ఈ సందర్భంగా పరిసరాలలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి ఆకర్షణీయమైన మొక్కలను నాటాలన్నారు. వైకుంఠ ధామంలో ఉన్న ఇంకుడు గుంతలోకి వర్షపు నీరు పోయే విధంగా కాలువలు తీయాలని చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలు ఆనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాని, సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పచ్చదనం పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ హాస్టల్లు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు విద్యను అభ్యసింస్తున్నారనే విషయం ప్రతిరోజు విద్యార్థుల సంఖ్యను ఆన్‌లైనోప్లె నమోదు చేయాలని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి రోజు ఎంతమంది రోగులను పరీక్షిస్తున్నారనే విషయం సైతం ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగనిర్ధారణ చేసే సివిపి పరీక్ష కిట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీల విషంలో ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని అన్నారు ముఖ్యంగా పాము కాటు, తేలుకాటు మందులతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను వైద్య శాలలను ప్రత్యేక అధికారులు



నిత్యం తనిఖీ చేయాలని అన్నారు. ప్రస్తుత సీజన్లో నమోదు కానున్న డయోరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వివరాలను ఎప్పటికప్పుడు తెలుపాలని సూచించారు. రెండు జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లా కలెక్టర్లకు సహకరించి అభివృద్ధి సాధించుకోవాలని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రకారం త్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు డ్రైడే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.

### పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి.. జిల్లాకలెక్టర్ దివాకర్ టి.ఎస్.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోకపోతే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు చెట్లను బాధ్యతాయుతంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# ఇసుక కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

మొదటి పేజీ తరువాయి





అసలు ఈఇసుక కాంట్రాక్ట్లు ఎ ందుకిలా చేస్తున్నారు. ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది కదా అడిగేవారు ఎవరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇసుక ఓవర్‌లోడ్‌తో వెళ్ళుతున్న లారీలకు అతివేగంతో అదుపు లేకుండా వెళ్ళుతుండటంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి అయినా అదే నిర్లక్ష్యం. రోడ్డు మీదనే లారీలను ఉంచి బారీ యంత్రాలతో లోడింగ్ చేస్తున్నారు. వాహన దారులు, గ్రామస్తులు అనేక సార్లు అధికారులకు ఇసుక కాంట్రాక్టర్‌లపై పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపనలు ఉన్నాయి.

మంగపేట మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీలో అక్రమాలకు అడ్డాగా మారింది. గ్రామస్తులు, వాహన దారులు ఇదేమి అని అడిగితే వారు అసలు లెక్కే చేయరు. ఇసుక ర్యాంపుల వద్దకు వెళ్ళి గోదావరిని చూడాలంటే ఇసుక కాంట్రాక్టర్‌ల అనుమతి తప్పని సరిగా తీసుకోవాల్సిందే లేకుంటే దాడులు జరుగుతున్నాయి. మంగపేట మండలంలో ఇసుకను అక్రమంగా, అనుమతులకు విరుద్ధంగా తీస్తున్నారని తెలుసుకుని విలేకరులు వెళ్ళితే వారిపై దాడులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇక లోడింగ్ విషయంలో అంతా నిర్లక్ష్యమే బారీ యంత్రాలతో ప్రధాన రహదారిపైనే లోడింగ్ చేస్తున్నారు. రైజింగ్ కాంట్రాక్టర్‌లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అనుమతులు ఎక్కడ, ఇసుక తీసేది ఎక్కడ అంటే ప్రశ్నార్థకం. చుంచుపల్లి ఇసుక క్వారీలను గిరిజన సొసైటీలకు అప్పగించారు. సొసైటీల వారికి ఎంతో కొంత ముట్ట చెప్పి గిరిజనులను సైతం మోసం చేస్తున్నారు. ఓవర్‌లోడ్‌తో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనితో కాంట్రాక్ ్టర్‌లకు కాసులు కురుస్తున్నాయి. చుంచుపల్లి ఇసుక క్వారీలపై అనేక పిర్యాదులురావడంతో స్పందించిన తహశీల్దార్ బైరి వీరస్వామి, డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్ చుంచుపల్లి ఇసుక క్వారీకి వెళ్ళి అక్కడ లోడింగ విధానాన్ని పరిశీలించారు. రోడ్డుకు రెండు వైపులా ఇసుకను ఏవిధంగా డంపింగ్ చేశారు, దానికి అనుమతులు ఏవిధంగా తీసుకున్నారు, ఎవరు ఇచ్చారు మిగతా కాంట్రాక్టర్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. మీరు ఏవిధంగా వ్యవహరిస్తున్నారని తహశీల్ధార్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. లోడింగ్ వ్యవహారం ప్రమాదకరంగా ఉందని ఇసుక కాంట్రాక్టర్‌లను హెచ్చరించారు.

# వేలాడుతున్న తీగలు ప్రాణాలు కోల్పోతున్న రైతులు...

**విద్యుత్ శాఖలో అనేక సమస్యలు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**షాక్‌కు గురై మృతి చెందుతున్న పట్టించుకునే నాధుడే కరువ..!**

**రేగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త**

కరెంటు సమస్యలు రైతు కుటుంబాల్లో చీకట్లు నింపుతున్నాయి. వేలాడుతున్న తీగలు రైతుల పాలిట శాపాలుగా మారుతున్నాయి. రోజురోజుకు విద్యుత్ శాక్‌కు గురై మృతి చెందే వారి సంఖ్య పెరుగుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. కరెంటు తీగలు రైతన్న పాలిట శాపంగా మారిన సమస్యను పరిష్కరించే వారే దొరకడం లేదు. ఒకేరోజు ఇద్దరు రైతుల ప్రాణాలు కోల్పొతున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గంలో రోజురోజుకు విద్యుత్ సమస్యలు



పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. వ్యవసాయ రైతులు అనేకసార్లు విద్యుత్ అధికారులక విన్నవించుకున్న ఎవ్వరున పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నీయొక్క వర్గ వ్యాప్తంగా సమస్య పెరికపోయినప్పటికి అదికారులు నిమ్మకు నీరు ఎత్తడం లేదు. గత కొన్నేళ్ల క్రితం వేసిన విద్యుత్ తీగలు కావడంతో తీగలు వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. కాగా వేలాడుతున్న తీగలకు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే రైతు, చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామంలో లక్ష్మారెడ్డి, అనే రైతు మృతి చెందిన విషయం తెలిసిందే, గతంలో కూడా విద్యుత్ షాక్‌కు గురై అనేకమంది రైతులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. గత ఏడాది రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మేదరబోయినా రణదీర్, దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బత్తిని కొమురయ్య, చిట్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన గోల్కొండ రమేష్, ముసపూరి రమేష్‌లు విద్యుత్ షాక్ గురై మృతిచెందారు. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ప్రమాదం జరిగి చనిపోతున్నారు. విద్యుత్ షాక్ గురై రైతుల కుటుంబాలు వీధిన పడుతున్న అధికారులు సమస్యలు పరిష్కరించడం లేదు అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. మిడిల్ పోల్స్ వేయాలని, హైలెవెల్ విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మేడిగడ్డపై డ్రోన్ ద్వారా వీడియో చిత్రీకరించిన గుర్తు తెలియని వ్యక్తి..!

డ్రోన్ ఎగురవేయడం పట్ల ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు చేయడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మరికొంత మందిపై కేసులు నమోదు అయినట్లు సమాచారం.గత నెల 26న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ సహ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ పర్యటనకు రాగా వారి పర్యటనను, గోదావరి వరద దృశ్యాలను గుర్తు తెలియని వ్యక్తి డ్రోన్ ద్వారా చిత్రికరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లుగా సమాచారం. నిషేధిత ప్రాంతం కావడంతో డ్రోన్ ఎగురవేయడంతో ఇరిగేషన్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మహదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# స్వచ్ఛధనం-పచ్చదనం అందరి సామాజిక బాధ్యత

## -13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్

**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం–పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని పరకాట పురపాలక సంఘం 13వ వార్డు కౌన్సిలర్ శనగరపు రజిని నవీన్ కుమార్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వార్డులో మున్సిపల్ అధికారులు,మెప్మా, ఆశ వర్కర్లతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు కౌన్సిలర్ అందించాలని..పచ్చదనం,పరిశుభ్రతతో వార్డులు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని,ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాఇలు నిర్వహిస్తోందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద,పాఠశాలల చుట్టుపక్కల, పొలాల వద్ద,ఖాళీ స్థలాల్లో,రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. మొక్కలు నాలడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరు సుఖసంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని, ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు మెప్మా అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు ప్రజల పాల్గొన్నారు.

# పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం, ఆగస్టు 6, (ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షుడు జాటోతు మంగీలాల్, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న పంచాయతి కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారం దిశగా దృష్టి సారించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరి సర్వీసులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో మరణించే సిబ్బందికి దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తాన్ని రూ.30వేలకు పెంచాలని, వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. ఈనెల 8లోగా



సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే ఆ రోజున పారిశుద్యంతో పాటు అత్యవసర సేవలను నిలిపివేస్తామన్నారు. ఆ తర్వాత రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ సత్యప్రకాష్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కనకలక్ష్మి, శ్రీను, భాస్కర్, యాకయ్య, శ్రావణ్, యాకమ్మ, పద్మ, ప్రశాంత్, సుగుణ, సంజీవ, యాకయ్య, తిరుపతయ్య, హరీష్, వెంకన్న పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో నెలకొని ఉన్న పోడు భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ను మర్యాద పూర్వకంగా కలిసిన రామన్ననాయక్ పోడు భూముల సమస్యలపై వినతిపత్రం అందజేసారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో అర్హులైన కొంతమంది పోడు రైతులకు ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు హక్కు పత్రాలు అందలేదని, గత ప్రభుత్వ హయాంలో వోటు చేసుకున్న కొన్ని లోపాల కారణంగా హక్కు పత్రాల పంపిణీ ఆగిపోయిందని వినతిపత్రంలో పేర్కొన్నట్లు రామన్ననాయక్ తెలిపారు. గిరిజన చట్టాలను పూర్తి స్థాయిలో అమలు జరిపే విధంగా చూడాలని కూడా కోరినట్లు తెలిపారు. కాగా మంత్రి ఇందుకు సానుకూలంగా స్పందించారని రామన్ననాయక్ తెలిపారు.

## దళితబంధు నిధులు విడుదల చేయాలి

గంగారం, ఆగస్టు 6, (ప్రభాతవార్త



దళితబంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని మండలానికి చెందిన నేతకాని కులస్తుల ఆధ్వర్యంలో ఎంపిడిఓ అప్పారావుకు మంగళవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా దళితబంధు మండల అధ్యక్షుడు దుర్గం మురళి మాట్లాడుతూ రెండవ విడత దళితబంధు నిధులు ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సభ్యులు దుర్గం వేణు, మండల సభ్యులు జనగంరవి, దుర్గం నారాయణ, బాబు, శోభన్‌బాబు, చిరంజీవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్‌కు స్నేహితుల సన్మానం

కేసముద్రం, ఆగస్టు 6, (ప్రభాతవార్త



కేసముద్రం పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం వరంగల్‌కు బదిలీపై వెళుతున్న స్టాఫ్‌నర్స్ శ్రీరామోజు ఈశ్వరిని మండలానికి చెందిన ఆమె చిన్ననాటి స్నేహితులు మంగళవారం సన్మానించారు. కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో 1994-95 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన క్లాస్‌మెట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మిత్రులు ఈశ్వరికి శాలువా కప్పి సన్మానించి వీడ్కోలు పలికారు. సుధాకర్, మారగాని సత్యనారాయణ, పిహెచ్‌సిల వైద్యాధికారులు తిరునగరి నంబికిషోర్, శ్రావణ్‌కుమార్, సురేష్, సిహెచ్ఓ సాజిద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేసముద్రంలో జయశంకర్ జయంతి

కేసముద్రం, ఆగస్టు 6, (ప్రభాతవార్త



స్థానిక శ్రీ వివేకవర్థిని హైస్కూల్‌లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ పోరాటానికి స్ఫూర్తి నింపిన మహనీయుడు జయశంకర్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్, ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కొత్తగూడ ఆగస్టు 6 (ప్రభాతవార్త



కళ్యాణ లక్ష్మీ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తహశీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో 38 కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష 116 చెక్కులను జెడ్పీటీసీ పుల్సం పుష్పలత చేతుల మీదుగా మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిబ్బంది సాంబయ్య,పపారావు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించాలి

### డీఎఫ్ఓ బి విశాల్

కొత్తగూడ ఆగస్టు 6 (ప్రభాతవార్త

నాటిన ప్రతి మొక్కను రక్షించాలని అవి పెరిగి మానవ మనుగడకు ఎంతగానో ఉపయోగపడుతాయని మహబూబాబాద్ జిల్లా డీఎఫ్ఓ బి విశాల్ మండల అటవి శాఖ అధికారులకు సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా మొక్కలు నాటి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్,ఎఫ్ఆర్ఓ వాజహత్ సిబ్బంది పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## తల్లిపాల ప్రాధాన్యతను తెలుసుకోవాలి



గూడూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తల్లి పాల ప్రాధాన్యత గురించి తెలుసుకోవాలని, బాలింతలు తమ బిడ్డలకు తల్లిపాలు పట్టడం విస్మరించవద్దని ఐసిడిఎస్ అయోధ్యాపురం సెక్టార్ సూపర్‌వైజర్ కె విజయకుమారి కోరారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని బొల్లెపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణీ స్త్రీలతో పాటు ఇతర లబ్దిదారులను సమావేశ పరచి తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్లు భారతి, ప్రేమలత, సుశీల, విఓఏ రేణుక, కార్యదర్శి ధనలక్ష్మి, హెల్పర్ పూలమ్మ పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

గూడూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త

తానే కొడుకై ఓ కూతురు తన తల్లికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారం పూర్తి చేసిన సంఘటన మండలంలోని బొద్దుగొండ గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన మోదుగు పద్మ (48) ఈనెల 5న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి భర్త, స్వాతి, జ్యోతి అనే ఇద్దరు కూతుళ్లు మాత్రమే ఉన్నారు. కొడుకులు లేరు. దీంతో పద్మ అంత్యక్రియల నిర్వహణ సమయంలో తల్లికి తలకొరివి పెట్టే బాధ్యతను చిన్న కూతురు జ్యోతి తీసుకుంది. గ్రామంలో మంగళవారం నిర్వహించిన పద్మ అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆమెకు కన్నీటి వీడ్కోలు పలకగా కూతురు జ్యోతి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారం పూర్తి చేసింది.

## నేడు గూడూరులో ఎమ్మెల్యే పర్యటన

గూడూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త

గూడూరు మండలంలో ఈనెల 7న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పర్యటించనున్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ఆరోజు ఉదయం గూడూరు మండల కేంద్రంలో చేపట్టనున్న కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఇదిలా ఉండగా ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అదే కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్వేత తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి

గూడూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త

గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి ఎంపిడిఓ వీరస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పాత్రను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి

**-తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామాల్లో అవగాహన**

**-గంగారం, అంకుషాపూర్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**



కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని తద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుదల సాధ్యపడుతుందని అన్నారు. కాటారం మండలంలోని గంగారం, అకుషాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో అవగాహన ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్‌వాడీకేంద్రాల్లో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా హ్యాండ్‌వాష్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన వెంటనే పుట్టిన శిశువుకు తల్లిపాలు పట్టించాలని, ఒక గంటపాటు తల్లి స్పర్శ కల్పించాలన్నారు. తల్లిపాలు తప్ప శిశువుకు ఏఇతర పదార్థాలు ఇవ్వరాదని తెలిపారు. బిడ్డకు క్రమంగా తల్లిపాలు పట్టించడం ద్వారా తల్లికి గర్భాశయ, అండాశయ, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ ఉంటుందని అన్నారు. శిశువుకు 6నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని వివరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సిహెచ్.సులోచన, ఎస్.పుష్పలత, పి.సునీత, షాహేద బేగం, బి.శ్రీలత, జి.హైమవతి, ఏఎన్ఎం మనోరమ, ఆశావర్కర్‌లు బి.కాంత, సిహెచ్.కవిత, ఆయాలు, ఏఎల్ఎంఎస్‌సి కమిటీ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-జాదరావుపేటలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త




విష జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్త చర్యలు పాటించాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. మంగళవారం కాటారం పిహెచ్‌సీ పరిధిలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విషజ్వరాలు ప్రబలకుండా ఉండేందుకుగాను ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్ర, మంగళవారాలు డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, అందరూ దోమతెరలు వాడాలని, కాయల్స్ జెట్ బిల్లలు వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటా తిరుగుతూ జ్వరసర్వేలు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి తిరుపతి, ఏఎన్ఎం పద్మావతి, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఆశాలు స్వరూప, వెంకటమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

**-తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే బడుగుల జీవితాలు బాగుపడుతాయనే సంకల్పంతో మలిదశ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ మహోన్నత వ్యక్తి అని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

**-ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యం**

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

**-శంకరాంపల్లిలో ఘనంగా స్వచ్ఛదనం-పచ్చదనం**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని శంకరాంపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పరిసరాలను, వాటర్ గేట్‌వాల్స్‌లను శుభ్రపరుచడంతో పాటు క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. త్రాగునీటిని ఫ్లోరోస్కోప్ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని ఆయా ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారి చేపించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజుతో పాటు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, ఆయా శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

కాళేశ్వరం, ఆగష్టు 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను హరిత హోటల్‌లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో హరిత హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## ఆల్ ఇండియా అంబేద్కర్ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొంకూరి మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, జిల్లా కన్వీనర్ పొట్ట పోచయ్య ఆదేశాల మేరకు కాళేశ్వరంలోని ఆది ముక్తీశ్వర ఫంక్షన్ హాల్‌లో గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా చకినారపు సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా గోర శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా లేతకరి చరణ్ దాస్, కోశాధికారి మేకల మహేషన, ఆర్గనైజింగ్ కార్యదర్శి బెల్లంపల్లి రాజయ్యలు ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ అనుసరించిన మార్గాన్ని ఎంచుకొని అణగారిన వర్గాల హక్కుల కొరకు నిరంతరం కృషి చేసేవిధంగా నూతనంగా ఎన్నుకోబడిన గ్రామకమిటీ సభ్యులు పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కొండపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు మేకల సురేష్, బొల్లం కిషన్, లేతకరి రవి, రేవెల్లి సంతోష్, లేతకరి శ్రీనివాసఖ, గోర దేవయ్య, లేతకరి అశోక్ తదితరలు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు తిరిగితే చర్యలు తప్పవు

**-పశు యాజమానులు ఇంటివద్దనే కట్టేసుకోవాలి**

**-ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామి**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



రోడ్లపై పశువులు తిరిగితే చర్యలు తప్పవని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామిలు హెచ్చరించారు. కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో జనాలు రద్దీ ఉన్న వ్యాపార సముదాయాల ప్రాంతంలో జాతీయ రహదారిపై పశువులు రోడ్లపై ఉండడంతో ప్రజలు, వాహనదారులకు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. కావున రోడ్లపై పశువులు తిరుగుతున్న సంబంధిత పశు యాజమానులు వారి ఇంటివద్దనే సంబంధిత పశువులను కట్టేసుకోవాలని సూచించారు. లేనియెడల అట్టి పశువులను బంజేరుదొడ్డిలో వేసి జరిమానా విధించడం జరుగుతుందని, మొదటిసారి కావడంతో ప్రస్తుతం చర్యలు చేపట్టకుండా సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. లేనియెడల సంబంధిత పశువులకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. వారితో పాటు కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కస్తూరిభా పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం డిఈఓ రాజేందర్, సెక్టోరల్ అధికారి రాజగోపాల్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంటగది, ఆహర పదార్థాలు, కూరగాయాలను తనిఖీ చేశారు. అదేవిధంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ఉత్తీర్ణతను పెంచే విధంగా ఎప్పటికప్పుడు విద్యార్థినీల చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలియ జేశారు. వారివెంట కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు పలు అంశాలపై అవగాహన



*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*

ఇండియాటుడే పూర్వ ప్రతినిధి, మల్టీ మీడియా ఇండిపెండెంట్ సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు, డాక్టర్ ఎస్.వెంకట నారాయణ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులతో చిట్ చాట్ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండియా టుడే పూర్వ ప్రతినిధి మల్టీమీడియా ఇండిపెండెంట్ సీనియర్ ఫ్రీలన్స్ జర్నలిస్ట్ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి జర్నలిజంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయని ఇప్పుడు డిజిటల్ మీడియాదే హవా అని అన్నారు. పలువురు జర్నలిస్టులు అడిగిన సందేహాలకు ఆయన తనదైన శైలిలో సమాధానలిచ్చారు. పలు అంతర్జాతీయ అంశాలపై మాట్లాడారు. ఏ దేశమైన సరే భారతదేశంలో మంచి సంబంధాలు పెట్టుకోకపోతే మనుగడ కష్టం అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తాజాగా బంగ్లా పరిణామాలపై ఆయన మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో ఏ పార్టీ వచ్చినా భారత్‌తో స్నేహపూర్వకంగా ఉండాల్సిందేనని అన్నారు. బంగ్లాదేశీయులు లండన్‌లో రెస్టారెంట్లు పెట్టుకున్నారని అయితే పాకిస్తానీయులైనా, బంగ్లాదేశీయులైనా ఇండియాన్ రెస్టారెంట్ పేరుతో నడిపిస్తారని పేర్కొన్నారు. ఎందుకంటే భారతదేశం అంటే ప్రపంచమంతా తెలుసు అని బంగ్లా పేరు చెబితే ఎవరికి తెలియదని ఎవరూ రారని అన్నారు. ఇండియా పేరు చెబితే అక్కడ మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. బంగ్లా అల్లర్లతో మనకు ప్రమాదం ఏమీ ఉండదని అయినా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణను ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువాతో సత్కరించి మెమోంటో అందించి గౌరవించింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, జాయింట్ సెక్రెటరీ విష్ణువర్ధన్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పీవీ మదన్ మోహన్, నేతలు వల్లాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

*రాయపర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త :*




రాయపర్తి మండలకేంద్రంలో కొందరు ఆర్ఎంపీలు పలురకాల డిగ్రీలు తీసుకొని వైద్యం చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్‌రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా భవాని క్లినిక్‌ను సీజ్ చేవారు. డాక్టర్ కృష్ణ అనే వ్యక్తి ఫామ్ డి చేసి వైద్యం చేస్తున్నాడనే సమాచారం మేరకు భవాని క్లినిక్‌లో తనిఖీలు చేపట్టారు ఈసందర్భంగా ఆస్పత్రిని సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఓతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఆర్ఎంపీలు ఫస్ట్‌ఎయిడ్ ట్రీట్మెంట్, జ్వరం వస్తే పారాసిటమల్ టాబ్లెట్స్ ఇవ్వాలి కానీ ఇంజక్షన్లు ఇవ్వడం చిన్నచిన్న ఆపరేషన్ చేసి కట్టు కట్టడం చేయకూడదన్నారు. రూరల్ ఏరియాలలో ఇంజక్షన్లు వికటించి ఎంతోమంది చనిపోతున్నారని, అర్హత లేని ఆర్ఎంపీల దగ్గర వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని, ఒకవేల ఆర్ఎంపీలు ఇలానే ఇంజక్షన్ చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### -టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్

*ప్రభాతవార్త-సుబేదారి:*



టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ పుట్టినరోజు వేడుకలు హనుమకొండ జల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని టీఎన్జీవో భవన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ఉద్యోగుల సమస్యలపై అనునిత్యం పోరాడే వ్యక్తిగా ప్రభుత్వానికి మరియు ఉద్యోగులకు మధ్య వారధిగా పనిచేస్తున్న మారం జగదీశ్వర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా హనుమకొండ జిల్లా ఉద్యోగుల పక్షాన భద్రకాళి అమ్మవారిని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలు పారదర్శకంగా జరిపించిన రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సుబేదారిలోని బాలసదనంలోని ఆడపిల్లలకు అన్నదానం మరియు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అధ్యక్షులు అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, లక్ష్మి, ప్రసాద్, సలీం, రామ్ ప్రసాద్, కుమార్, రాజమౌళి, రాజేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

*పర్వతగిరి, ఆగస్టు 6,ప్రభాతవార్త*

స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో, డిపివో రాంరెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేశారు. కార్యాలయంనకు విచ్చేసిన సిఈవోకి మండల ప్రతేకాధికారి బి.సంజీవరెడ్డి, ఎంపిడివో ఎం.శంకర్ నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపివో సుశీల్ కుమార్, ఈసి కె.రాజు, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛధనం, పచ్ఛధనం భాగస్వాములు కావాలి

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*శాయంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ ఎంత మేము సైతం అంటూ గ్రామాలలో స్వచ్చదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జయశంకర్ జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టులో భాగంగా రైతులకు మామిడా మొక్కలను గండ్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ ప్రాజెక్ట్ అమల్లో భాగంగా రైతులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా భూసారం నిస్సారయిత స్థితిలో ఉన్నటువంటి నేలాల్లో మొక్కలను నాటడం వర్షపు నీటికి కొట్టకుపోకుండి ఉండటం కొరకై ఈ మొక్కలను పెట్టుకోవాలని అన్నారు. ఇది ప్రాజెక్టులో రైతులకు కావలసినటువంటి రైతులకు అందించారు. అదేవిధంగా ఈ స్వచ్ఛధనం, పచ్ఛధనం కార్యక్రమంలో మేము సైతం అని ప్రజ్వల్ సంఘం పర్యావరణ పరిరక్షణ కొరకై కాపాడాలని ఉద్దేశంతో రైతులకు అమలు చేస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ ప్రతినిధులు ఎంఐఎస్ కో ఆర్డినేటర్ అక్కల రమేష్, శాయంపేట పియు మేనేజర్ పియు మేనేజర్ జి.మానస, క్షేత్ర సిబ్బంది గౌస్ సునీల్, రాంబాబు, ప్రశాంత్, భానుమతి, అనీఫా, రైతులు పురుషోత్తం రెడ్డి, రవీందర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య ఎంఎస్‌డబ్ల్యు పరీక్షా టైంటేబుల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

కేయూ దూరవిద్య ఎంఎస్‌డబ్ల్యు (చివరి సంవత్సరం) పరీక్షా టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ మంగళవారం విడుదల చేశారు. పరీక్షలు మొదటి పేపర్ ఈనెల 17న, రెండవ పేపర్ ఈనెల 20న, మూడవ పేపర్ ఈనెల 24న, నాల్గవ పేపర్ ఈనెల 28న, ఐదవ పేపర్ ఈనెల 30వ తేదీన, ఆరవ పేపర్ సెప్టెంబరు 2వ తేదీన మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య విశ్వవిద్యాలయ విద్యాకళాశాలలో జరుగుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## బీఎల్ఎస్‌సీ పరీక్షా టైంటేబుల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

కేయూ దూరవిద్య బీఎల్ఎస్‌సీ (మొదటి సెమిస్టర్) పరీక్షా టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ మంగళవారం విడుదల చేశారు. పరీక్షలు ఈనెల 13వ తేదీన మొదటి పేపర్, 16న రెండవ పేపర్, 19న మూడవ పేపర్, 21న నాల్గవ పేపర్ జరుగుతాయని పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య విశ్వవిద్యాలయ విద్యా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో జరుగుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడాలని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం ఆధ్వర్యంలో జయశంకర్‌కు నివాళులు

*హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొందుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లులు అర్పించారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఆచార్య జయశంకర్ స్మృతి వనంలో దివంగత జయశంకర్ జయంతి వేడుకలలో భాగంగా విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్‌తో కలిసి పరపతి సంఘ: నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. జయశంకర్ సార్ అమర్ రహే అని, జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దామని నినదించారు. అనంతరం సంఘ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధోజు విద్యాసాగర్, వేల్పుల దేవాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిషలు కొట్లాడిన, పరితపించిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పరపతి సంఘం, ఉపాధ్యాక్షులు శ్రీపాద సుధాకర్‌రావు, కోశాధికారి డా॥ పొడిచెట్టి విష్ణువర్ధన్, సంయుక్త కార్యదర్శి చిలువూరి శ్రీధర్, డైరెక్టర్లు మట్టెవాడ బ్రహ్మావారి రాగి కరుణాకర్, పుప్పాల ఆంజనేయులు, సిద్ధోజు సూర్యప్రకాశ్, విశ్వబ్రాహ్మణ జాతీయులు పిన్నోజు సదానందచారి, శ్రీధర తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో ఘనంగా గద్దర్ వర్ధంతి సభ






కళాకారుల ఆట పాటతో ఉర్రూతలూగిన వేదిక
అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు చప్పుళ్లతో ర్యాలీ
తన పాటలే తూటాలుగా మలిచిన యుద్ధ నౌక గద్దర్
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాలికి గజ్జె కట్టిన గద్దర్
దున్నే వాడికే భూమి కావాలని ఉద్యమించిన కామ్రేడ్
జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సభ ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. కళాకారుల ఆటపాటలతో వేదిక ప్రాంగణం ఉర్రూతలూగింది. కళాకారుల సంఘం, ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వ హించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, కళాకారులు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన జరిగిన గద్దర్ మొదటి వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాయుధ పోరాటంలో పనిచేసి తన ఒంటిలో తూటాలు ఉన్నా కూడా ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగం ప్రకారం ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ గ్రామాన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాలుకు గజ్జకట్టి గోసి గొంగడేసి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. 1949 లో జన్మించిన విఠల్ రావు అలియాస్ గద్దర్ తన చిన్న తనం నుండి హాస్టళ్లలో ఉండి చదువుకొని భూస్వామ్య బూర్జువా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నే వాడికి భూమి కావాలని ఉద్యమం నిర్వహించిన చరిత్ర గద్దర్‌దని వారు అన్నారు. ప్రపంచలోనే గుర్తింపు పొందిన కళాకారుడు గద్దర్ అని, జన నాట్యమండలిలో పనిచేసి చివరి రక్తం ప్రజల కోసం ధారపోసి వీర మరణం పొందిన మహోన్నతమైన వ్యక్తి గద్దరన్న అని వివరించారు. సభాధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ పేద ప్రజల కోసమే తన జీవితాన్ని అర్పించిన గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, ములుగు జిల్లా కేంద్రంలో మరియు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వరాఉ ప్రభుత్వాన్ని కోరారు. గద్దర్ జయంతిని, వర్ధంతిని ప్రభుత్వమే అఇకారికంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సభలో సీనియర్ కళాకారుడు డా. పోరిక సామ్యూల్ నాయక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ట రాజయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జన్ను రవి మాదిగ, సీనియర్ జర్నలిస్టు చుంచు రవి, సీనియర్ కళాకారుడు డా. సామ్యల్ నాయక్, కళాకారుడు వెంకట్ రామ్ నాయక్, మహిళా సంఘం నాయకులు ఝాన్సీ మరియు మున్నీ, ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణన్న, పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, ఎంపీటీసీల ఫోరం నాయకులు పోరిక విజయ రాం నాయక్, కళాకారులు రాగుల శంకర్, మోతే రమేష్, ఉపేందర్, బత్తుల చుంచు రాజేందర్, గద్దల రాజేందర్, ఇనుముల మల్లయ్య, గుండ మీది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌సార్ జయంతి వేడుకలు





**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్‌సార్ జయంతి రాష్ట్ర ఉత్సవంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన అధికారిక సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అన్యాయాన్ని సహించని ధైర్యంతో జయశంకర్ తన వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని, స్వాతంత్ర్య అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాల మీద లోతైన నిశితమైన పరిశీలన, అధ్యాయనం పరిశోధన జరిపి, సాంఖ్యక ఆధారాలతో సమస్త ప్రజానీకాన్ని ఒప్పించి చివరకు ప్రత్యేక రాష్ట్ర సాధన కలను నిజం చేసి తెలంగాణ రాష్ట్ర పితామహుడిగా జయశంకర్‌సార్ స్ఫూర్తిదాయ కమన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కమలాకర్, ఇతర అధ్యాపకులు బైరి సత్యనారాయణ, డా. కందాల సత్యనారాయణ, ఎమ్ఎమ్. కె. రహీమూద్దిన్, డా. ఎమ్, సోమయ్య, డా. జె. రాజీరు, భూక్య భద్రు, ఆర్. రుద్రాణి, ఎస్, రజిత, డా. డి. సంధ్య, డా. బి. గాయత్రి, బి. వీరన్న, నిజామ్, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెలిలో....** తెలంగాణ జాతిపిత ఉద్యమకారుడు ప్రొఫేసర్ జయశంకర్‌సార్ జయంతి పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లీ శివాజీ, బొట్ల పవన్, ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, గుమ్మడి వేణు, ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల పార్టీ అద్యక్షులు మాజీ ప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలు, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ మెంబర్లు, వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పుట్టిన రోజు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**దుగ్గొండిలో..** తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ తాజా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు నిరంతరం పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా ఎంపిపి కాట్ల కోమలభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, తిరుపతి రెడ్డి, దొనపాటి జనార్ధన్, గిన్నె భాస్కర్, చింత యుగేందర్, తిరపతి, కందకట్ల శ్రీనివాస్ రెడ్డి, తెప్ప శంకర్, ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రంగారావు, ప్రభాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యారంగంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండేం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్ గౌడ్, కృష్ణమోహన్, వల్ల వేణు, గణేషు, వైనాల రాజు, భద్రు, బాలరాజు వీరాచారి, కుమారు రమేష్, కవిత, రోజా రాణి, స్వప్న, స్రవంతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...** తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తిలో ముందుండి నడిచిన ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట హైస్కూల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేష్, యాకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## చేనేత సమస్యలపై కృషి చేస్తా

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



చేనేత సమస్యలపై కృషి చేస్తానని చేనేత రాష్ట్ర అద్యక్షులు రాపోలు వీరమోహన్ అన్నారు. మంగళవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నర్సంపేట ద్వారకపేట రోడ్డులో గల ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ చేనేత వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్ అధ్యక్షతన చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. జియో టాకింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రతి ఒక్క చేనేత కార్మికులకి త్రెఫ్ట్ ఫన్, చేనేత బీమా, నేతన్న భరోసా పథకాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. శాయంపేట మాజీ ఎంపిపి బాసాని చంద్రప్రకాష్ మాట్లాడుతూ చేనేత సంఘాల పటిష్టత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నేతన్నలు నేసిన చీరలు ఎగ్జిబీషన్లో అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు చిలువేరు రజిని బారతి, కౌన్సిలర్ పెండం లక్ష్మీ, సీనియర్ ఉపాధ్యక్షులు రాపోలు వెకటేశ్వర్లు, బట్టల వర్తక సంఘం అద్యక్షులు కూచన రవీందర్, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కొంగ నారాయణ, యువజన సంఘం అద్యక్షులు రావిరాల శ్రీనివాస్, పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, యూత్ అధ్యక్షులు దొంతు రాజేష్, రేలా మంజుల, మహిళా విభాగం అధ్యక్షురాలు తక్కళ్లపల్లి ఉమా, యువజన విభాగం సామల ప్రశాంత్‌తో పాటు పలువురు పద్మశాలీలు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## నూతన అడ్వకేట్ లీగల్ కన్సల్టెంట్ కార్యాలయంను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు

నెక్కొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



లావుడ్య తిరుమల్ చౌహాన్ జన్మదిన సందర్భంగా నూతన ఆఫీస్ చౌహాన్ అసోసియేట్స్ అడ్ అడ్వకేట్ లీగల్ కన్సల్టెంట్స్ కార్యాలయంను నెక్కొండ ఎస్సై మహేందర్‌తో కలిసి టిపిసిసి సభ్యులు డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మనన రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట బాల్ అసోసియేషన్ సీనియర్ అడ్వకేట్ అంబటి శ్రీనివాస్, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి శ్రీపాల్ రెడ్డి, అడ్వకేట్ ఏజీపి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురంలో విద్యార్థులకు బెల్టుల పంపిణీ

**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త** మండలంలోని కోనాపురం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం బెల్టులు టైలు బ్యాడ్జీలు పంపిణీ చేపట్టారు. ఎడ్ల నర్సింహారెడ్డి జ్ఞాపకార్థంగా అతని కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడ్ల నారాయణ రెడ్డి విద్యార్థులకు సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వట్టిపెల్లి రమ, మాజీ వార్డు మెంబర్ చిలువేరు చిరంజీవి, ఎడ్ల మధుసూధన్ రెడ్డి, స్కూల్ హెడ్ మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పట్టు పట్టెను పారిశుధ్యంపై ....!

క్లీన్ అండ్ గ్రీన్ దిశగా ఏజెన్సీ గ్రామాల రోడ్లు

బయ్యక్కపేట, నార్లాపురం తాడ్వాయిల్లో బేష్‌గా పనులు

అధనపు కలెక్టర్ ఆగ్రహంతో పారిశుధ్యంపై దృష్టి పెట్టిన అధికారులు

ఇంచార్జి ఎంపివో ఆధ్వర్యంలో కాటాపురం ఎస్సీ కాలనీలో పనులు

పనులు పరిశీలిస్తున్న ఎంపిడివో వసునా వాణి





**మేడారం, ఆగస్టు 05, ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాల ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. రోడ్లన్నీ బురదమయంతో పారిశుధ్యం లోపించి ఉన్నాయి. జిల్లా అధనపు కలెక్టర్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్త చేశారు. ఈ క్రమంలో పారిశుధ్య పనులపై దృష్టి పెట్టారు. తాడ్వాయి మండలంలోని నార్లాపురంలో పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. నె ల రోజులుగా గ్రామ పంచాయతీ సిబ్బందితో ఈ పనుల్లో నిమఘ్నమయ్యారు. రోడ్ల వెంట బ్లీచింగ్ జలగడం, ఇళ్ల ఆవరణలోని గోలేలు, కులాయిలలో నిల్వ లేకుండా తొలగిస్తున్నారు. దుర్వాసన రాకుండా పనులు చేయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఆరోగ్యంగా ఉండాలని రోడ్లపై చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. ఇదిలా ఉండగా, మంగళవారం బయ్యక్కపేటలో రోడ్ల వెంట బ్లీచింగ్ జల్లించారు. ఇన్ని పనులు కంటి తుడుపుగానో, పూర్తి చేయించడమో తెలియదని గ్రామస్థులు ఆశ్చర్య పోతున్నారు. ఎంపిడివో వసునా వాణి ఈ పారిశుధ్య పనులను పరిశీలించారు. వర్షం కురుస్తున్నప్పటికీ మండలంలో పర్యటించారు. పారిశుధ్యంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సీరియస్‌గా ఉన్నారు. అధనపు కలెక్టర్ శ్రీజా ఎప్పుడు ఏ గ్రామాన్ని సందర్శిస్తారో తెలియడం లేదు. అధికారులు, పంచాయతీ కార్యదర్శుల్లో దడ పుడుతోంది. మండలంలోని కాటాపురం, ఎస్సీ కాలనీలోని సైడ్ కాలువలో చెత్తా చెదారం మురుగు నీరు నిల్వ ఉంది. దోమలు పెరిగి విలయతాండవం చేస్తున్నాయి. ఈ కాలనీ వాసులు నానా అవస్థలు పడుతున్నారు. ఈవిషయం తెలియడంతో ఇంచార్జి ఎ ంపివో చందులాల్ కాలనీని సందర్శించి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ సైడ్ కాలువ పనులను పరిశీలించారు. కారోబార్ యాకూబ్ ఆధ్వర్యంలో ఈ పనులు మంగళవారం ప్రారంభించారు. పనులు ముమ్మరంగా చేయాలని ఎంపివో ఆదేశించారు. ఈ పనులతో ఎస్సీ కాలనీ వారికి కొద్దిపాటి ఉపశమనం కలిగింది. ఇంచార్జి ఎంపివో సేవలు మరువలేనివని పంచాయతీ కార్యదర్శి కాలనీ సందర్శించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికీ మా కాలనీ సమస్యలు తీరి పోనున్నాయని తెలిపారు.




## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ సిద్ధాంత కర్తకు ఘన నివాళులు

ఏటూర్‌నాగారం, ఆగస్టు 05,(ప్రభాతవార్త:



ఏటూర్‌నాగారం బీఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నందు గల జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త స్వరాష్ట్ర భావాజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని వెలిగెత్తిచాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నిలిచిన జయశంకర్ సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన శోధించు ... సమీకరించు అనే నినాదాన్ని తెలంగాణ పోరాటంలో పాటించి తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసి తెలంగాణ సాధనలో ముందు నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, దన్నపనేని కిరణ్, కొండాయి చిన్ని, వావిలాల ముత్తయ్య, బాసాని శేఖర్, తిరుపతి, శ్రీరాములు, కుమార్, రమణయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం...మీ కోసం

మరమ్మతులకు గురైన తాడ్వాయి హైవే రోడ్డు

జాగ్రత్తగా వెళ్లాలని పోలీసుల సూచనలు

మూలమలుపులలో వేగాన్ని తగ్గించి వెళ్లండి

ప్రాణం పోతే రాదు

ప్రయాణం ఆగితే మరో రోజు వెళ్లొచ్చు

నిధానమే ప్రధానంగా ప్రయాణం చేయాలి

ప్రజల బాగు కోసం పోలీసుల సేవలు








మేడారం, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మేము కోసం మీ కోసమంటూ ప్రజల బాగు కోసం పోలీసులు సేవలందిస్తున్నారు. అందరూ బాగుండాలి అ oదులో మనముండాలి అంటారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పి శబరీష్ ప్రజల బాగు కోసం పోలీసుల సేవలను అందిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ప్రజలకు పరిచయం అవుతూ ఎక్కడ చెట్లు పడినా , ప్రమాదాలు జరిగినా అక్కడ తామున్నామని తెలియజేస్తూ సేవలందిస్తున్నారు. తాడ్వాయి నుండి పస్ర వరకు హైవే రోడ్డు ఇసుక లారీల రద్దీతో పాడైంది. బైక్‌లు, ఆటోలు వెళ్లలేకుండా రోడ్డు పాడైంది. అశ్రద్ధగా వెళితే ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేస్తున్నారు. తాడ్వాయి ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వర్షంలో తడుస్తూ సేవలందించడం అభినందనీయంగా ఉందంటున్నారు. తాడ్వాయి నుండి చిన్న బోయినపల్లి వరకు ఈ రోడ్డు కూడా అధ్వాన్నంగా మారింది. మూల మలుపులు ఉన్నాయి. వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా వెలితే సురక్షితంగా వెళతారు. ప్రాణం పోతే రాదు... ప్రయాణం ఆగితే మరో రోజు వెళ్లవచ్చు. ప్రయాణికులు నిధానంగా ప్రయాణిస్తే ప్రయాణం సుఖంగా సా గుతుంది. పోలీసులు ప్రయాణికులకు పలు విధాలుగా సూచనలు చేస్తున్నారు. ప్రజల కోసం పోలీసులు శ్రమిం చడం జిల్లాలోనే సంచలనం అయింది. తాడ్వాయి పోలీసులు చేస్తున్న పనులతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. రోడ్ల పై చెట్లుపడినా ప్రయా ణికుల ప్రయాణంలో ఆటకం ఏర్పడినా విషయం తెలియగానే ఆ ప్రదేశానికి చేరుకొని వర్షంలో తడుస్తూ రోడ్లపై అడ్డంగా చెట్లను తొలగిస్తున్న పోలీసుల సేవలకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించిన రాబిన్‌హుడ్ఆర్మీ స్వచ్ఛంద సంస్థ

నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త



రాబిన్‌హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, పండ్లు, బిస్కెట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం సభ్యులు అనుముల నితిష్ నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు వారానికి రెండు రోజులు పౌష్టికాహారం అందివ్వాలనే ఉద్దేశంతో సంవత్సరకాలం పాటు పాఠశాలను దత్తత తీసుకొని దాతల సహకారంతో విద్యార్థులకు సేవ చేయడానికి ముందుకు వచ్చామని, విద్యార్థులకు కావలసిన స్టేషనరీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుత రాజు, చెట్టి రమేష్, గోపి, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

-మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

**దుగ్గొండి, ఆగస్టు 6, ప్రభాతవార్త** మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో మంగళ వారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురువాలంటే మొక్కలను నాటి పరిరక్షించుకోవాలన్నారు. అనంతరం 200 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజగోపాల్, స్థానిక ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అంగన్ వాడీ టీచర్ శ్రీదేవి, పోలీసులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఏర్పాటే చేసిన కార్యక్రమానికి లక్ష్మణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎస్సై అరుణ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ములుగు మెడికల్ కళాశాలను దేశంలోనే అత్యున్నతిగా తీర్చిదిద్దాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**ఆత్మ మాజీ డైరెక్టర్ బుల్లెట్ ఓదెలు, మేడారం మాజీ డైరెక్టర్**



**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :**
గత రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మారుమూల ప్రాంతమైన ఈ జిల్లా ప్రజలకు వైద్యం, ఆరోగ్యం మరియు మెడికల్ విద్యను అందించే కృత నిశ్చయంతో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేసి అందులో భాగంగా 300 పడకల ఆసుపత్రి, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బందిని కూడా నియమించారని తెలిపారు. జిలమెడికల్ కలెక్టర్ టిఎస్ దివాకర స్వయంగా దగ్గరుండి ఎప్పటికప్పుడు మెడికల్ కాలేజీని పనులను పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రతిపాదికన నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలని కాలేజిని, ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. నేషనల్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్ అయినా డా. చంద్రశేఖర్ (జనరల్ పిజీషియన్) సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డా. రాజ్ దేవడే, ప్రొఫెసర్ డా. కిశోర్, డా. సుధాకర్ (చిల్డ్రన్స్), డా. ఉషారాణి గైనకాలజిస్ట్, డా. వాణిశ్రీ (మైక్రో బయాలజీ), డా. శాంతి కుమారి (జనరల్ సర్జన్), డా. వినయ్ బాబు (సర్జన్), డా. గౌతమ్ (సైకియాట్రిస్ట్), డా. విజయ్ (ఈఎన్‌టి) డా. సుజాత (సర్జన్), డా. సుహాసిని (స్కిన్ స్పెషలిస్టు), డా. లక్‌పతి (ఈఎన్‌టి), డా. దీపిక (అనస్తీషియా), డా. సమ్మయ్య (డయాగ్నసిస్), డా. అనిల్ (చిల్డ్రన్ స్పెషలిస్ట్), డా. భారతి (అనస్తీషియా), డా. మాదవీ లత (మైక్రో బయాలజీ), డా. శ్రీకళ (అనాస్తీయా) డా. శ్వేత రెడ్డి (గైనకాలజిస్ట్) డాక్టర్లతో స్వయంగా మాట్లాడి ఇక్కడ గతంలో కొందరికి పనిచేసిన అనుభవం ఉన్నా మీకు ఈ ప్రాంత ప్రజల మీద ఉన్న నమ్మకాన్ని, విశ్వాసాలను కాపాడుతూ ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ మరియు మెడికల్ విద్యార్థులను ఉత్తమ డాక్టర్లుగా తీర్చిదిద్ది ములుగు జిల్లా మెడికల్ కాలేజ్‌గ ఆ నిలబెట్టాలని అన్నారు. ఇక్కడ వైద్య విద్యను అభ్యసించిన వైద్య విద్యార్థులు రాబోయే రోజుల్లో సమాజంలో అంచలంచెలుగా ఎదిగి మన జిల్లా మెడికల్ కాలేజ్ పేరును నిలబెట్టే విధంగా తీర్చిదిద్దాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బుల్లెట్ ఓదెలు, ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన క్రీడా కారులు ఎం. అర్జున్, రామ్ చరణ్‌లు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎ ంపికైనట్లు కోచ్ పర్వతాల కుమార స్వామి మంగళ వారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాకారం గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో జావలింగ్ త్రో లో అర్జున్ అలాగే రాంచరణ్ 400, 100 మీటర్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడా కారులు ఈనెల 7వ తేదీన రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని కోచ్ పర్వతాల కుమార్ స్వామి తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

**మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కకు వినతి పత్రం**

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :**
ములుగు జర్నలిస్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కు ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యలపై మంగళవారం ఉదయం వినతి పత్రం అందజేశారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎనగుందుల కొమురయ్య మాట్లాడుతూ జిల్లాలోని విలేకరులు గత 15 సంవత్సరాలుగా ఇళ్ళ, ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సుప్రీం కోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్లీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా, మండల కేంద్రాలలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రిడెటెషన్లతో సంబంధం లేకుండా జేహెచ్ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేటు, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులన్నింటిలోనూ క్యాష్‌లెస్, వైద్య సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో వివిధ కులాలకు చెందిన విలేకరులకు



సంబంధిత కార్పోరేషన్ల ద్వారా పథకాలను వర్తింపచేయాలని తెలిపారు. గత జనవరి నెలలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో ప్రెస్ క్లబ్ కోసం భూమి పూజ చేసిన స్థలంలో భవనాన్ని వెంటనే నిర్మించేలా అధికారులను ఆదేశించాలని ఆయన అన్నారు. గతంలో అక్రిడేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు ఇప్పటి వరకు అక్రిడేషన్లు మంజూరు చేయలేదని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్లు అందించేలా చూడాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉపాధ్యక్షుడు చంచు రమేష్, జాయింట్ సెక్రటరీ అలుగొండ రమేష్, కోశాధికారి సంగ రంజిత్, కమిటీ సభ్యులు ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ-పచ్ఛదనంలో ప్రజలను భాగస్వాములను చేయాలి

**తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**





**జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ చీటకోడూరు డ్యామ్‌ను మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా రెండవరోజు 22వ వార్డులో తాగునీటి ట్యాంక్ శుభ్రపరిచే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంక్ పరిసరాలలో బ్లీచింగ్ చల్లింపచేస్తూ తాగునీరు కలుషితం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అపరిశుభ్రత తొలగించాలన్నారు. దోమలను అరికట్టేందుకు చెత్తాచెదారం తొలగించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం..పచ్ఛదనంలో బాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే



**నెల్లికుదురు, ఆగస్టు 6,ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం..పచ్ఛదనంలో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛదనం.. పచ్ఛదనం కార్యక్రమంలో పలువురు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు పరిరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, తమ ఇండ్లచుట్టు, కాలనీల్లో మురికినీరు చేరకుండా చూసుకో వాలని, గ్రామాల్లోని అధికారులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాల న్నారు. మురికినీటితో దోమలు, ఈగలు,కీటకాల వలన అంటువ్యాదులు ప్రబలి ఆందోళనకరమైన విషజ్వరాలు వచ్చి ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాధం ఉంటుందన్నారు. అధికారులు స్వచ్ఛదనం.. పచ్ఛదనంపై ప్రజలకు అవగాహణ కల్పించాలని సూచించారు. అనంతరం ప్రొఫేసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాజు, ఎంపిడిఓ బాలరాజు తోపాటు వివిధ శాఖల అధికారులు సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, నాయకులు పులి వెంకన్న,వెన్నం క్రాంతి, సలుగు హన్మంతు, మానేందర్, మద్ది రాజేష్, పూర్ణచందర్, పులి నర్సయ్య, పులి శ్రీనులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పందుల పెంపకానికి భూమి కేటాయించాలి

**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**
పందుల పెంపకానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని పరకాల తహసీల్దార్‌కు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ పరకాల మండలంలో సుమారు 500 కుటుంబాలు పందుల పెంపకం పై ఆధారపడి ఎరుకల కులస్తులకు పెంపకం దారుల సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.ఎరుకల కులస్తుల సొసైటీలకు రెండు నుంచి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని సెక్యులర్ జీవో నెంబర్ 56జారీ చేసినట్లు పేర్కొన్నారు.పరకాల రెవెన్యూ డివిజన్లో నివసిస్తున్న వారికి ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో పందుల ఫామ్‌లో నిర్మించుకోవడానికి ప్రభుత్వ భూములను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిరుపతి, సమ్మయ్య, రమేష్, చిన్న సారయ్య, రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనకు జీవితాన్ని అర్పించిన వ్యక్తి జయశంకర్‌సార్

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలుగా సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్

## నగర మేయర్ గుండు సుధారాణి

### బల్దియాలో ఘనంగా ప్రొ॥ జయశంకర్ సార్ జయంతి వేడుకలు.

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాన ఆచార్య జయశంకర్ సార్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాన్ని తెలంగాణప్రజలు సదా స్మరించుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాధించాలనే సంకల్పంతో నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షతను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిగా ఆయన ఆశయ సాధనను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించారని మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని 6 దశాబ్దాలు సజవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ శైలజ టిపి ఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏసిపి ఖలీల్, జేపిఓ జగదీశ్వరి సూపరింటెండెంట్లు బాకం సంతోష్, ఆనంద్ తదితరులుపాల్గొన్నారు.

వరంగల్ వార్త





## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా ప్రొ॥ జయశంకర్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ అధికారులు సిబ్బంది ఉద్దేశిస్తూ అదనపు డీసీపీ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన ప్రొ॥ జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని తెలిపారు. ప్రొ॥ జయశంకర్‌కు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్ రాజు, పరిపాలన విభాగం ఎఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐ.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐ.లు, పరిపాలన విభాగం ఇతర పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు పున్నారు.

## ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొ.జయశంకర్ సర్ జయంత్ సందర్భంగా నడికూడ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలు కాపాడిన డయల్ 100



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** డయల్ 100 ఒక నిండు ప్రాణాన్ని కాపాడింది. వివరాల్లోకి వెళితే రేపాక కీర్తన (20) తండ్రి గిరిబాబు తాళ్లపూస పల్లి గ్రామము, కేసముద్రం మండలం అనే అమ్మాయి తండ్రి ఇంట్లో మందలించినందుకు ఇంట్లో నుంచి చనిపోతానని బయటికి వచ్చి వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఉండి తన మేనబావ వినయ్‌కి ఫోన్‌చేసి పురుగుల మందు డబ్బా చూపిస్తూ నేను చనిపోతున్నాను నాకు బతకాలని లేదు అని అంటూ వీడియో కాల్ చేసి చూపెట్టగా వెంటనే అతను డయల్ 100కి కాల్ ఫోన్ చేసి చెప్పగా, వెంటనే కాల్ రిసీవ్ చేసుకునన ఇంతే జారుగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లూకోర్ట్ కానిస్టేబుల్స్ రాజయ్య మరియు శ్రీనివాసులు స్పందించి రైల్వే స్టేషన్ మరియు చుట్టుపక్కల ప్రదేశాలలో వెతకగా ఆమె పురుగుమందు డబ్బా పట్టుకునిని రైల్వే స్టేషన్ ముందు ఎవరూ లేని ప్రదేశంలో ఉండగా బ్లూకోర్ట్ కానిస్టేబుల్‌పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కి తీసుకొనివచ్చి ఆ అమ్మాయితో మాట్లాడగా ఆమె గిరిబాబు ప్రతిసారి మందలిస్తుండు అని తనకు బతకాలని లేదని చనిపోవాలని ఉందని అని చెప్పగా కౌన్సిలింగ్ ఇచ్చివారి తల్లిదండ్రులను పిలిపించి వారికి అప్పగించడం జరిగింది. డయల్ 100 కాల్ చేయడంతో వెంటనే స్పందించి అమ్మాయి ప్రాణాలు కాపాడిన బ్లూకోర్ట్ కానిస్టేబుళ్లను ఏసిపి నందిరాం నాయక్ అభినందించారు.

## కృష్ణవేణి స్కూల్లో వ్యాసరచన పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ కృష్ణవేణి స్కూల్ దేశాయ్ పేట్ రోడ్డు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి విచ్చేసి వ్యాసరచన పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనంపై వ్యాసరచన పోటీలో ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు పోటీపడి రాయడం గొప్ప విషయమని ఇందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ పి. కళ్యాణ్ రామ్‌తో పాటు యాజమాన్యానికి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్, వార్డ్ ఆఫీసర్ స్రవంతి, జవాన్లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాల సంఘం అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ క్యాతం సూర్య దత్త శాస్త్రీ



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ వేద పాఠశాలల సంఘం అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ క్యాతం సూర్య దత్త శాస్త్రీ అఖిల భారత పద్మ బ్రాహ్మణ వేద పాఠశాలల సంఘం అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ డాక్టర్ పాశికంటి ధనుంజయ శాస్త్రీ అఖిల భారతపద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం వారు కలిసి ఉమ్మడిగా వీరిని ఇటీవల అహోబిలంలో జరిగిన 24 నుండి 26 జులై మహాసభలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ద్మ బ్రాహ్మణ వేద పాఠశాల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యదత్త శాస్త్రీ మాట్లాడుతూ వైదిక శాస్త్రీయ సనాతన ధర్మాన్నికాపాడుతూ ఋషుల జ్ఞాన సంపదను సమ సమాజ శ్రేయస్సుకై వినియోగిస్తూ ధర్మోరక్షతి రక్షిత: అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ ఆధ్యాత్మిక విలువలిన ఇనుమడింపజేసేల కృషా చేస్తానని తెలిపారు.

## ఎంఈవోకు వినతి పత్రం అందజేత

**ఐనవోలు,ప్రభాతవార్త** ఐనవోలు గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు పెరిగి ఇప్పుడిప్పుడే గ్రామస్తుల ఆర్థిక సహకారంతో కమిటీగా ఏర్పడి ముందుకు వెళ్తున్న క్రమంలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను పక్క గ్రామ ప్రభుత్వ పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపకూడదని కోరుతూ ఎంఈవో వెంకటేశ్వర్లకు మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,పూర్వ విద్యార్థుల అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు.మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈవో వెంకటేశ్వర్లను మాజీ ప్రజాప్రతినిధులు,పూర్వ విద్యార్థుల పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మర్యాదపూరకర్వంగా కలిశారు.చరిత్ర కలిగిన ఐనవోలు ప్రభుత్వ పాఠశాల ఇప్పుడిప్పుడే మెరుగు పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల ను ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు పంపకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.పూర్వ విద్యార్థుల పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బొల్లెపెల్లి సురేష్‌గౌడ్,రాజారపు రాజుకుమార్,నల్లబెట్ల చిన్నరాజు యాదవ్,బరిగెల భాస్కర్,బరిగెల రాజయ్య,కొండేటి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## మల్లన్న సన్నిధిలో హన్‌మాన్ చాలీసా

**ఐనవోలు,ప్రభాతవార్త** ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో హన్‌మాన్ చాలీసా బృందం భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామానికి చెందిన 25మంది హన్‌మాన్ చాలీసా పారాయణం, భక్తి గీతాలతో తమ భక్తిని చాటారు.కార్యక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,బృందం అధ్యక్షుడు దారం రమణయ్య,సభ్యు లు తదితరులు ఉన్నారు.



# సీఐపై న్యాయవాదుల కన్నెర్ర..!

## - సస్పెండ్ చేయాలని రాస్తారోకో



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ పోలీస్‌స్టేషన్‌లో అడ్వకేట్ దంపతులపై జనగామ సీఐ తన సిబ్బందితో దాడిచేశారని ఆరోపిస్తూ జనగామ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనగందుల చంద్ర ఋషి ఆధ్వర్యంలో నిరసనగా న్యాయవాదులు మంగళవారం కోర్టును బయ్‌కాట్ చేశారు. అనంతరం జిల్లా జడ్జికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జనగామ కోర్టు నుంచి ర్యాలీగా ఆర్ అండ్ బి గెస్టహౌస్ వరకు చేరుకుని రోడ్డుకు అడ్డంగా నిలబడి సీఐ రఘుపతిరెడ్డిని, ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని రాస్తారోకో నిర్వహించారు. దీంతో సంఘటన స్థలానికి ఏసీపీ పార్థసారథి చేరుకుని న్యాయవాదులకు నచ్చచెప్పి రాస్తారోకోను విరమింప చేయించారు. అంతకుముందుగా బార్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించి సీఐ, ఎస్ఐలు అడ్వకేట్ దంపతులపై దాడిచేసినందున వారిపై చర్యలు తీసుకునే వరకు కోర్టును రోజు బయ్‌కాట్ చేయాలని నిర్ణయించగా కమిటీ సభ్యులు కొందరు సీనియర్ న్యాయవాదులు నిజ నిజాలు విచారణ చేసిన తరువాత కార్యాచరణ ప్రకటించాలని వారి అభిప్రాయం వ్యక్తంచేసినట్లు తెలిసింది. రాస్తారోకో కార్యక్రమంలో అధికసంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అష్టదళ పాదపద్మారధన సేవ

**చిల్పూరు, ఆగస్టు 6 (ప్రభాతవార్త :**



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీస్వామివారి కళ్యాణం, హోమం, అష్టదళ పాదపద్మారాధన సేవ, బంగారు పద్మాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణగా అరటిపండ్లతో అలంకరించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు గాను భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదమును స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న, చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణకోసం జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్

**దేవరుప్పుల, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ కె.రాము హాజరై జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలుగా సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీలాదర్ నవీన్‌కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ్య, జూనియర్ అసిస్టెంట్‌లు భాగ్యలక్ష్మీ, వెంకటేష్, రికార్డు అసిస్టెంట్‌లు మంజుల, మహేందర్, అటెండర్లు యాకయ్య, అక్బర్, చంద్రయ్య, రేణుక, కంప్యూటర్ ఆపరేటర్ అనురాగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

**బచ్చన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమస్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి బచ్చన్నపేట చౌరస్తాలోని జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమస్ఫూర్తిగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల గ్రామశాఖ నాయకులు, మండల సోషల్‌మీడియా నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్‌సార్‌కు ఘన నివాళులు

**తరిగొప్పుల, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బానోతు ఖాసీం ఆధ్వర్యంలో మంగళవారం ఆచార్య జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచి జీవితాన్ని అంకితం చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్ఐ గుజ్జు రవీందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, మంజుల, జ్యోతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి ప్రధాత జయశంకర్‌సార్

**పాలకుర్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమశిఖరం, తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తిప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ముఖ్యనాయకులు పాముశ్రీను, తిమ్మారావు, నకీర్త యాకయ్య, వెంకట్, నాగేశ్వర్, రమేష్, పార్టీ మాజీ ప్రతినిధులు, సోషల్‌మీడియా ప్రతినిధులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## దళితమోర్చ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

**చిల్పూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ చిల్పూరు మండల అధ్యక్షులు కందుకూరి రజనీకర్ ఆధ్వర్యంలో డిపూనయటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ చిల్పూరు మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం ఎస్సీకుటుంబాలకు 12లక్షలు దళితులకు (దళితబంధు) లా ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు సంవత్సరానికి వేయికోట్ల రూపాయలు ఇవ్వాలన్నారు. జిల్లా నాయకులు ఆరూరి కొర్నెల్, బూత్ అధ్యక్షులు వల్లభోజు బ్రహ్మాచారి, బీజెవైఎం నాయకులు నామాల రాహుల్, గొల్లపల్లి శైలేష్, కోరిమి సంపత్, కోరిమి ప్రణయ్‌యాదవ్, రాజు, అశోక్, రమేష్, సంపత్, రాకేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కట్కూరు కురుమసంఘం నాయకులు

**బచ్చన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కట్కూరు కురుమసంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌నాయకుడు ముసిని రాజు ఆధ్వర్యంలో కట్కూరు కురుమసంఘం నాయకులు కలిసి సంఘం సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పబ్బాల ఎల్లయ్య, ఎర్ర మల్లయ్య, ఒగ్గ ఐయాలం, ముసిని ఎల్లయ్య, ఎనుగుల పవన్, గుడెసి ఓజాలు, మల్యాల బాలరాజు పాల్గొన్నారు.

## ప్రయాణీకురాలు బ్యాగ్‌ను అప్పగించిన డిపో అధికారులు

### -బ్యాగ్‌లో ఆరుతులాల బంగారం, 40తులాల వెండి



**జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
ప్రయాణీకురాలుకు తాను ప్రయాణంచేసే బస్సు మిస్‌కావడంతో ఆబస్సులోని సదరు ప్రయాణీకురాలు బ్యాగ్‌ను జనగామ డిపో అధికారులు తిరిగి తెప్పించి అప్పగించిన సంఘటన మంగళవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి జనగామ డిపో మేనేజర్ ఎస్.స్వాతి తెలియచేసిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... జనగామ డిపోలో ఆడెపు రాధమ్మ అనే ప్రయాణీకురాలు పోచంపల్లి గ్రామం నుంచి ఉప్పల్‌కు వెళ్లేందుకు తొర్రూరు డిపో బస్సు ఎక్కిందని, జనగామకు రాగానే కండక్టర్‌కు సమాచారం అందించకుండా బస్సుదిగి టాయిలెట్‌కు వెళ్లగా ఆ బస్సు జనగామ డిపోనుంచి ఉప్పల్‌కు వెళ్లిపోయిందన్నారు. అది తెలిసిన ప్రయాణీకురాలు రాధమ్మ ఈవిషయమై డిపో అధికారులకు సమాచారం అందించగా డిపో అధికారులు ఆ బస్సులో ఏమున్నాయని విచారించగా ఒక సంచిలో ఆరుతులాల గల బంగారు నక్లెస్, పుస్తెలతాడు, 40తులాల వెండి ఉందని తెలుపగా వెంటనే బస్టాండ్‌లోని ఔట్‌సోర్సింగ్ కానిస్టేబుల్ అనిల్‌కుమార్ చాకచక్యంతో సదరు బస్సు వివరాలు తెలుసుకొని బ్యాగ్‌ను జనగామ డిపోకు తెప్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డిపో అధికారులు డిపో మేనేజర్ ఎస్.స్వాతి, అసిస్టెంట్ మేనేజర్ డి.హుస్సేన్‌లు బాధిత ప్రయాణీకురాలుకు వాటిని అప్పగించారు. ఈకార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్‌కానిస్టేబుల్ ఆర్.యాదగిరి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సమ్మయ్య, యాకయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్‌సార్ జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ యుగేందర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో విమల, ఆర్ఐలు శ్రీనివాస్, శరత్‌చంద్ర, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

బిఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం నర్సంపేట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, రాయిడీ రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, శానబోయిన రాజు కుమార్‌లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్‌నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి



వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బండి రమేష్, మండల శ్రీనివాస్, పాషా, గందే చంద్రమౌళి, గంప రాజేశ్వర్, అప్పాల సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, రాయరాకుల సారంగం, కల్లేపెల్లి సురేష్, ఎస్కే ఇర్ఫాన్, పెండెం వెంకటేశ్వర్లు, కొల్లూరి లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, నాయిని వేణు, దోమ్మటి సంతోష్, పేరుమండ్ల రవి, తడిగోప్పుల మల్లేష్, బోల్లేపెల్లి కుమార్, పోతరాజు బాబు, నల్ల రవీందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించగా మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి, మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లీ శివాజీ, బొట్ల పవన్, ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, గుమ్మడి వేణు, ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల పార్టీ అద్యక్షులు మాజీ ప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలు, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ మెంబర్లు, వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పుట్టిన రోజు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఘనంగా వనప్రేమికులు గోకా రామస్వామి పుట్టినరోజు వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమికులు, పర్యావరణ వేత్త అయిన గోకా రామస్వామి 70వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో మొదటగా పట్టణ సిపి రమణమూర్తితో కలిసి గోకా రామస్వామి మొక్కలు నాటారు. అనంతరం విజ్‌డమ్ పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులచే 70వ పుట్టినరోజు సందర్భంగా 70మీటర్ల గ్రీన్ ఫ్లాగ్‌ను పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శించారు. ఈ గ్రీన్ ఫ్లాగ్‌ను పట్టణ సిఐ రమణమూర్తి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతిని పచ్చదనంగా మార్చాలని పిలుపునిచ్చారు. రామస్వామి తన 70వ పుట్టినరోజు సందర్భంగా 70మీటర్ల గ్రీన్ ఫ్లాగ్ ప్రదర్శించి 70మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయమని అందరూ రామస్వామిని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. శాంతి వనంలో రామస్వామి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకా లీలావతి, ట్రస్ట్ నిర్వాహకులు గోకా వినోద్, స్వప్న, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, కోట డేవిడ్, కాసుల రవికుమార్, మొగిలిచెర్ల రాము, కాసుల వెంకటాచారి, బ్రహ్మకుమారి ప్రతినిధులు, విజ్‌డమ్ పాఠశాల ఎన్‌సిసి ఇంచార్జి ప్రశాంత్, విద్యార్థులు, దుగ్గొండి సాహితీ స్కూల్ నిర్వాహకులు భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, ఆగస్టు 6, ప్రభాతవార్త



విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా చేయాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా ఫుడ్‌కమీషన్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే బియ్యాన్ని వంట గదిని పరిశీలించారు. నాణ్యమైన నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చేయాలన్నారు. మెనూ పాటిస్తున్నారా.. వారానికి ఎన్ని సార్లు విద్యార్థులకు గుడ్లు పెడుతున్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి కూరగాయాలు అందేవిధంగా చేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ వచ్చే విధంగా ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తారన్నారు. పలు అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ ఆనంద్, శారద, భారతి, జ్యోతి, పీడీ కౌసల్యదేవి, ఎంపిడివో డా. అరుందతి, ఆర్‌సి, మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లయ్య, ఆర్ఐ రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, డిఇవో వాసంతి, ఎంఇవో చదువుల సత్యనారాయణ, డా. వనమాల, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి పనులను పరిశీలించిన సీడీఎంఎ స్పెషల్ ఆఫీసర్

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

మున్సిపాలిటి అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర అధికారి జీ.కృష్ణకుమార్‌రెడ్డి మంగళవారం పట్టణంలో మున్సిపాలిటి కార్యకలాపాలను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య, పారిశుద్యం, వీధికుక్కల బెడద తదితర అంశాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలు వ్యాదుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమీషనర్ రాజేష్, జేఏవో రజిని, సానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



నర్సంపేట మాదన్నపేట రోడ్డు సిటిజన్ క్లబ్ నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించగా బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి బీసీ కుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ కుల గణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతామన్న హామీని నెరవేర్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆ దిశలో ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని ఈ నెల 10న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే సత్యాగ్రహ దీక్షను పార్టీలకతీతంగా రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ సంఘాల నాయకులు హాజరై మన యొక్క బీసీ సత్యాగ్రహాన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మాట నిలుపుకునే విధంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్నారై సెల్ రాష్ట్ర నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా నాయకులు మచ్చిక రాజు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బీసీ సంఘం జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, బీసీ పవర్ జిల్లా నాయకులు బాల్నే సుభాష్, గుడికందుల సనత్ కుమార్, సంతోష్ గౌడ్, సుమన్, రంజిత్, రాజా, క్రాంతి, రాజేందర్, రవిత, స్వప్న, సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరావుపేట విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నెక్కొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం(ఆర్‌బిఎస్‌కె)లోభాగంగా వైద్యాధికారులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ భవిత, ఏఎన్ఎలు విద్యార్థులకు కంటి పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి సిఫారసు చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో పోలపెల్లి కళ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. గ్రామానికి చెందిన పోలేపల్లి కళ ఆరోగ్యం బాగు లేకపోవడంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 26వేల రూపాయలు మంజూర య్యాయి. అట్టి చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నాయకులు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉప సర్పంచులు బండారి సత్యం, ననుమాస కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలపెల్లి భిక్షపతి, శంకేసి రంజిత్, మంచిగా సదానందం, వేములపల్లి కుమారస్వామి, ననుమాస కళాధర్, పోలేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



స్వాతంత్ర దినోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అనిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖాల అధికారులను ఆదేశించారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భావజాలానికి సంబంధించిన పాటలపై పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిపిఆర్ఓ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిపై స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిఆర్డీఓను ఆదేశించారు. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి. పరిశుభ్రం చేయాలని ఆర్డీఓ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అతిథులకు షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంస పత్రాలు జారీకి అధికారులు 10వ తేది వరకు జాబితాను అందజేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో గద్దర్ విగ్రహంను ఏర్పాటు చేస్తాం

భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో వచ్చే వర్ధంతి నాటికి కామ్రేడ్ గద్దర్ విగ్రహంను ఏర్పాటుకు కృషి చేస్తామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. భారత్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో భాగంగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కత్తుల వంతెన మీద కవాతు చేసిన గద్దర్ పీడిత వర్గాల గొంతుకగా నిలిచారని పాటనే ఆస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమంలో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారని కొనియాడారు. విప్లవోద్యమం, దళితోద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో అగ్గిగళంతో యుద్ధం చేశారని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్ అని అన్నారు. అనునిత్యం పోరాడిన గద్దరన్నను స్మరించుకోవటం మనందరికి కర్తవ్యమని అన్నారు. అదే విధంగా భూపాలపల్లి పట్టణం, రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను ఎంఎల్ఎ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, పీసీసీ మెంబర్ చల్లూరి మదు, నాయకులు శ్రీరాములు, రాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, బుర్ర కోంరయ్య, మంతెన రాజేష్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కుర్మిళ్ల రజితశ్రీనివాస్, ముంజాల రవీందర్, క్యాతరాజు సాంబమూర్తి, పిప్పాల రాజేందర్, ఇస్లావత్ దేవన్, సజ్జనపు స్వామి, పైడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో జయంతి వేడుకలు

భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడు తెలంగాణ వాదంను ప్రపంచంకు వినిపించిన మహాజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటిలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ చిత్రపటానికి చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, ఇంచార్జీ మేనేజర్ విభాస్కర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునిల్, ఇంజనీరింగ్ విభాగపు మున్సిపల్ ఇంజనీర్ మానస తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందిస్తాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

రేగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై రూ. 39 లక్షల 31 వెయ్యి 500 విలువ గల చెక్కులను 156 మంది లబ్దిదారులకు అందజేశారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కొర్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నినిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞాన్ రావు, మాజీ జెడ్పిటిసి సాయిని విజయ, నాయకులు పున్నం రవి, మైస బిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, పట్టెం శంకర్, కొలెపాక సాంబయ్య ఏనుగు రవీందర్ రెడ్డి, మటికే సంతోష్, పాతపెళ్ళి సంతోష్, పొనుగంటి వీరబ్రహ్మం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి

భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త



ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరిం చుకొని సింగరేణి యాజమా న్యం భూపాల పల్లి ఏరియాలో వేడుకలు జరుపుకున్నారు. స్థానిక జీఎం కార్యాల యం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జరిగిన జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జీఎం సయ్యద్ హాభీబ్‌హుస్సేన్ సార్ చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ ఓరుగల్లు ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి మలిదశల ఉద్యమాల్లో పాల్గోని హింస మార్గం కాకుండా మేదావులందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్రంను సాధించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, అధికారులు జోతి, పోషమల్లు, నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య పాల్గొన్నారు.




**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలి

**-మండల ప్రత్యేక అధికారి శ్యామూల్**

రేగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి శ్యాములన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాముల్ పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. సైడ్ కాలువల యందు నీరు నిలువకుండా తగు జాగ్రత్తలుతద తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్ పౌడర్, దోమల మందు సకాలంలో చల్లించాలని ఆదేశించారు. గ్రామంలో ఫీవర్ సర్వే పూర్తి స్థాయిలో చేపట్టాలని, ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్పందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు కోనరావుపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనుల గురించి గ్రామపంచాయతీ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాంప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు రాంబాబు, స్రవంతి, ఏఎన్ఎం రాధిక, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడేషన్ జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త



అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయూ) స్వాగతించింది. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, జల్దీ రమేష్ మాట్లాడారు. టిఎస్ జెయు, టీజేఎ, టీజేజేఎసిల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడేషన్ జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులో లోపాలను ఎత్తిచూపుతూ రద్దు చేయాలని కోరుతున్నా మన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తుందని ఆశాభావంను వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేస్తున్న జిల్లా, నియోజ కవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వటం పట్ల హర్షం ప్రకటించారు. తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2016లోని షెడ్యూల్‌ను హైకోర్టు కొట్టివేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించటం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ మేరకు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ సన్మానం

కాళేశ్వరం, ఆగస్టు 6, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కాళేశ్వరం గ్రామంలో 46 సంవత్సరాలుగా కాళేశ్వరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తూ సేవలందించిన గ్రామానికి చెందిన కామిడి మధుసూదన్ మంగళవారం నాడు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి తపాల శాఖ ఉద్యోగులు బంధుమిత్రులు గ్రామస్తులు హాజరై ఘనంగా సన్మానించారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రొ॥జయశంకర్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్,ఆగస్టు6,ప్రభాతవార్త**

ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధనపు ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రజాల ఆకాంక్ష కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకోసం తెలంగాణ ఉద్యమం, ఇడ్లిసాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కిఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని దేశవ్యాప్తంగా వేధికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేశారన్నారు. వారి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. వారి స్ఫూర్తితో పోలీస్‌శాఖ ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, ఆర్.ఐ అడ్మిన్ అనిల్, ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది, డిపివో సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యకార్యక్రమాల అమలులో మానుకోటను అగ్రభాగాన ఉంచాలి

**-జిల్లా వైద్యాధికారి కళావతిబాయి**

**మహబూబాబాద్,ఆగస్టు6,ప్రభాతవార్త**

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 10నుండి 25వరకు గంగారం, కోమట్లగూడెం, కొత్తగూడ, గంధంపల్లి, ముల్కనూరు, బయ్యారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో జరిగే బోధవ్యాధి నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రొగ్రాం అధికారులకు సూచించారు. ప్రతి నెలలో జరిగే ఆశా సమావేశాలకు అధికారులు విధిగా హాజరై కార్యక్రమాల అమలుపై విశ్లేషించి జాతీయ



ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలో సిజేరియన్ కాన్పులశాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలని దానికి తగ్గట్టుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలన్నారు. మొదటిసారి గర్భందాల్చిన స్త్రీల యొక్క ఇంట్లో పెద్దవారికి నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే మందులను ఉపయోగించేలా చూడాలన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ మురళిధర్, ప్రొగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ శ్రావణ్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, డాక్టర్ జాదవ్, డిపిఎంఓ రవీందర్, సూపరింటెండెంట్ వాహిద్‌అలీ, వాణి, రాజు, గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గుండెచప్పుడు గద్దరన్న

**-గుగులోతు కిషన్‌నాయక్**

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు6,ప్రభాతవార్త**



అణగారిన బలహీన వర్గాల గుండెచప్పుడు గద్దరన్న అని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం దళిత, గిరిజన ప్రజాసంఘాలతో కలసి స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాయుద్ధనౌక జనం గుండెల చప్పుడు గద్దర్ అని కొనియాడారు. ఉద్యోగం వచ్చినా లెక్కచేయకుండా పీడిత, శ్రామిక, దళిత గిరిజన అణగారిన వర్గాల కోసం, వారి హక్కుల కోసం తన జీవితాన్ని దారపోశారన్నారు. దోపిడి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా కాలికి గజ్జెకట్టి గొంగడి భుజాన వేసుకొని తన ఆటపాటలతో అనేక రాష్ట్రాలు తిరిగి ప్రజాచైతన్యం కోసం పోరాటం చేసిన గొప్ప విప్లవోద్యమ నాయకుడని, వేలమంది ఉద్యమకారులను, కళాకారులను తయారుచేసిన మహనీయుడని కొనిడాయాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గిళ్ల పీరయ్య, కెవిపిఎస్ దుడ్డెల రాంమ్మూర్తి, ఎల్‌హెచ్‌పిఎస్ భీమానాయక్, న్యాయవాదులు వాసం ఆనంద్, సతీష్, నాయకులు గుంజె హన్మంతు, రవివర్మ, గణేష్, బిక్షపతి, బావ్‌సింగ్, సూర్యప్రకాష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మాధవపురంలో ప్రొ॥జయశంకర్ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ రూరల్,ఆగస్టు6,ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని మాధవపురం జెడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా



బద్రినారాయణ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. నేటి యువత వారి ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, స్నేహిలత, నాగయ్య, చంద్రశేఖర్, సుజాత, రమాదేవి, సౌభాగ్య, వీరన్న, సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కురవి ఆలయ హుండి లెక్కింపు

**కురవి,ఆగస్టు6,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి వారి హుండి ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు స్వామివారికి, అమ్మవారికి సమర్పించిన కానుకలు 28 మార్చి 2024 నుండి 5ఆగస్టు 2024వరకు స్వామివారి హుండి ఆదాయం 38లక్షల75,717, అమ్మవారి హుండి ఆదాయం 12లక్షల 73,330 వచ్చాయని మొత్తం 51లక్షల, 4వేల 950రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా నందనం కవిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవి, సమ్మయ్య, జగన్, జితేందర్, తిలక్, మహేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# జిల్లా ఖజానా శాఖ అధికారిగా వి.సత్యనారాయణ

**మహబూబాబాద్,ఆగస్టు6,ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా ఖజానా శాఖ అధికారిగా వి.సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీరు ఖమ్మం నుండి బదిలీపై మహబూబాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జివో ప్రసిడెంట్ డి.అరుణ, ట్రేజరర్స్ రామకృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, కిషోర్, రమేష్, సుందర్, నరేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి,పిఎంపిలు స్థాయికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

**-జిల్లా వైద్యాధికారి కళావతిబాయి**

**మరిపెడ,ఆగస్టు6,ప్రభాతవార్త**



ఆర్ఎంపి, పిఎంపిలు తమ స్థాయికి మించి వైద్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతిబాయి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రజల పిర్యాదు మేరకు ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్‌లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేద ప్రజలు అనేకమంది ఉన్నందున వారి జీవితాలతో ఆడుకోవద్దన్నారు. ప్రజలు తమ వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ దవాఖానాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లి తమ డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు. తక్కువ సమయంలో జ్వరాలు తగ్గడం కోసం రోగులకు ఎక్కువ డోస్ మెడిసిన్ ఇస్తున్నారన్నారు. దీంతో రోగుల ఆరోగ్యంపై అనేక రకాలుగా పరిణామాలు చూపిస్తాయని అన్నారు. అనంతరం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న డాక్టర్ శంకర్ హాస్పిటల్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి ప్రొ॥ జయశంకర్

**మరిపెడ,ఆగస్టు6,ప్రభాతవార్త**



తెలంగాణ ప్రజలకు ఆదర్శమూర్తిగా ప్రొఫెసర్ జయశంకర్ నిలిచారని మరిపెడ జెడ్పి హెచ్ఎస్ పాఠశాల హెచ్.ఎం అనంత రాములు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాలలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ తన జీవితాంతం తెలంగాణ కోసం అవిరామంగా పోరాడి తెలంగాణ సాదించుటలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ప్రజానికం వారి సేవలను ఎన్నటికి మరిచిపోరన్నారు. నేటి యువత జయశంకర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహిద, సురేష్, బాబురావు, రాజకుమారి, సుధా, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసికి ఘనంగా వీడ్కోలు

చిన్నగూడూరు,ఆగస్టు6,ప్రభాతవార్త



మండల జెడ్పిటిసి మూల సునితమురళీధర్‌రెడ్డి పదవీవిరమణ సందర్భంగా కాంగ్రెస్ మండలకమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మండల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికిలో కీలకపాత్ర పోషించారన్నారు. వారు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, మూల రంజిత్‌రెడ్డి, పట్ల రవికిరణ్, సుదగాని నగేష్, వెంకన్న, శ్రీధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ॥జయశంకర్ జయంతి వేడుకలు

చిన్నగూడూరు,ఆగస్టు6,ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామారావు, మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి, మండల సేవాలాల్‌సేన అధ్యక్షుడు బాధావత్ సురేష్, నాయకులు కొమురెల్లి, ఉన్నతాధికారులు తిరుమలరావు, మేరి, సుమన్, జాఫర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

కురవి,ఆగస్టు6,ప్రభాతవార్త




ఈ నెల 1నుండి 7వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు మండలంలోని జూజూర్‌తండా అంగన్వాడి టీచర్ కె.అరుణ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వచ్చే వరకు తల్లిపాలు త్రాగించాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, ఆశావర్కర్ సునిత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సూదనపల్లి పాఠశాలలో జయశంకర్ జయంతి వేడుకలు

కురవి,ఆగస్టు6,ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని సూదనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ వీరి పేరు మీదుగా ప్రతి విద్యా సంవత్స రం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, అంజద్‌పాషా, బాలరాజు, సారంగం, గ్రామ కార్యదర్శి మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు6,ప్రభాతవార్త



నేటి విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంది, ప్రజాయుద్ద నౌక గద్దర ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భభంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన గొప్ప మహనీయులన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ అని కొనియాడారు. ప్రిన్సి పల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సి పల్ కెబి శంకర్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ కె.ప్రసాద్, జూనియర్ కాలేజి ప్రిన్సి పల్ శ్రీపాల్‌రెడ్డి, అధ్యాపక బృందం సిహెచ్.ప్రసాద్, రమేష్, ఉప్పలయ్య, ముత్తయ్య, యాకుబ్‌పాషా, రాజు, రమేష్, రవి, ప్రసాద్, రేణుక, నరేష్, శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ వర్ధంతి

కురవి,ఆగస్టు6,ప్రభాతవార్త



ప్రజాయుద్ద నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో సామాజిక చైతన్యవేధిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్‌ల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక విప్లవ యెధుడు, సామాజిక విప్లవకారుడు గద్దర్ అని కొనియాడారు. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన వ్యక్తి అని కొనియాడారు. అడవిలోని ఆదివాసిల వేదనను డప్పుమీద పలికించిన వీరబాహుడని అన్నారు. దళితుల రక్త బిందువుల నుండి దళిత పులల వీరగాధలను వినిపించి దళిత పోరాటానికి డప్పులు మోగించిన గద్దరన్నకు ప్రత్యేక నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర మల్లయ్య, పిడిమర్తి ఉపేందర్, మంగిలాల్‌నాయక్, మందుల శ్రీను, శ్రీనివాస్, లాల, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాటానికి దిక్సూచి ప్రొ॥జయశంకర్

మహబూబాబాద్‌రూరల్,ఆగస్టు6,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిలాంటి వారు ప్రొఫెసర్ జయశంకర్ అని మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ సదానందం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం కళాశాలలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న జయశంకర్‌సార్ ఆంద్ర వలసవాద దోపిడికి వ్యతిరేకంగా, అసమానతలకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను రచించారని అన్నారు. ఆయన జీవితం తెలంగాణ ప్రజలకు అంకితం చేశారని కొనియాడారు. అలాంటి మహనీయులను స్మరించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి యువత వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం పర్వీన్‌బేగం, కుమార్, సాదిక్‌అలీ, రవికిరణ్, శ్రీనివాస్, రియాజ్, శ్రీను, సురేందర్, కిరణ్‌కుమార్, స్వాతి, సరిత, పావని, సృజన, నాగేశ్వర్‌రావు, అప్రోజ్, యాకన్న, రవి, శ్రావణ్, రమేష్, బాగ్యలక్ష్మి, సత్యనారాయణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కళాశాలలో ప్రో.జయశంకర్ జయంతి

నెల్లికుదురు, ఆగష్టు 6,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో మంగళవారం ప్రో.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ శ్రీనివాస్‌రెడ్డి,ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ నిర్వాహాణ అధికారి మర్స కట్ల అనీల్‌కుమార్ మాట్లాడుతూ.... ప్రో,జయశంకర్ తెలంగాణ రాష్ట్రం సాధనకోసం ఆహర్నిషలు కృషిచేశాడన్నారు.మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచి రాష్ట్ర సాధనకు కృషిచేశాడన్నారు. కళాశాల అద్యాపకులు శ్రీనివాస్, కవిరాజు, ప్రకాష్‌బాబు, రఘురాం, నాగేశ్వర్‌రావు,రామ్మూర్తివెంకటేశ్వర్లు,దూపటి శ్రీనివాస్, మహేందర్, బాబు, యాకన్న, సతీష్,సుభాష్,అద్యాపకేతర బృందం లక్ష్మన్, ప్రదీఫ్,రమ,బిక్షు,ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ

ఇనుగుర్తి, ఆగష్టు 6,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో స్థానిక తహశీల్దార్ దామోదర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ ముఖ్య అతిధిగా హజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా 17మంది లబ్దిదారులకు రూ.17లక్షల 17వేల 272లను అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు,వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,మాజీ ఎంపిటీసి కదిరే జగన్,మాజీ సర్పంచ్‌లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

దంతాలపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకుని సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని బీరిశెట్టిగూడెం విడిసి కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్ అజాద్ అన్నారు. మంగళవారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో విలేజి డెవలప్‌మెంట్ కమిటీ (విడిసి) ఆధ్వర్యంలో రూ.30వేల ఖర్చుతో పాఠశాలలో చేపట్టిన బాలికల మరుగుదొడ్లను పాఠశాల ఇంచార్జ్ ఎచ్‌ఎం నగేష్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఉమారాణి,నిర్మల,విడిసి కమిటీ సభ్యులు మిదుతపల్లి సురేందర్,సారయ్య,లింగాల గణేష్,దొనికెన మనీష్,అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలతో సహా తల్లి అదృశ్యం

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

భర్త వేధింపులు భరించలేక పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన మండలంలోని జల్ది గ్రామ తండాలో నెలకొంది.తండాకు చెందిన కొర్ర సునీత యాకుబ్ దంపతులకు కుమార్తె బిందు కుమారుడు కిరణ్ ఉన్నారన్నారు.భర్త మద్యం తాగి తరచుగా కొట్టడంతో తల్లితో సహా పిల్లలు ఇబబ్బందులు పడే వాళ్లని స్థానికులు పేర్కొన్నారు.ఈ క్రమంలో సునీత తన ఇద్దరు పిల్లలు తీసుకోని ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోయింది.అప్పటి నుండి ఈ రోజు వరకు ఎక్కడ వెతికినా ఆచూకి లబించలేదు అన్నారు.కాగా సునీత



సోదరుడు గుగులోతు వీరాస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై అకస్మాత్తు దాడులు

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. సిఐ ఆర్.నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో గుడుంబా, గంజాయి, నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనాపురం గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆర్.రాజన్న మాట్లాడుతూ మండలంలో గంజాయి, గుడుంబా నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కోనాపురం గ్రామంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడుంబా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకుందామని, చేయి చేయి కలిపి నాటు సారాని అరికట్టాలన్నారు. గ్రామంలో గుడుంబా విక్రయిస్తే



సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎండి.వాజిత్, స్వర్ణలత, నాగరాజు, వినోద్‌లు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన కోసం జీవితాన్ని త్యాగంచేసిన మహానుభావుడు జయశంకర్‌సార్

గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలనే ఒకేఒకలక్ష్యం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్‌సార్ అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్-ఐజెయు) మండల అద్యక్ష, కార్యదర్శి నేలంశ్రీనివాస్, రూపన్‌శంకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సంర్భంగా మంగళవారం బస్టాండ్ సెంటర్‌లోని కాంస్య విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆంధ్రవలసవాదుల దోపిడి నుండి తెలంగాణ విముక్తి చెందాలని, రచనల ద్వారా ఉద్యమానికి ముందు వరుసలో ఉండి ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆరుదశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన శిఖరమని, తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తిదాత అని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా, మండల నాయకులు రావూరి ప్రశాంత్, తాళ్ళూరి కొండల్‌రావు, దువ్వసతీష్, మాదాశ్రీకాంత్, తదితరులున్నారు.



### ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఘననివాలి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత, సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపత్తి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి తెలంగాణ జాతిపిత జయశంకర్‌సార్ చిత్రపటానికి ఆయా కళాశాలలో అద్యాపకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జయశంకర్‌సార్ కీలకపాత్ర వహించారని, తెలంగాణ వెనుకబాటు తనానికి గురైందని గల్లీనుండి డిల్లీ దాక తనగళం విప్పిన యోదుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్ కళాశాల అద్యాపకులు డాక్టర్ రామ్మోహన్‌రావు, నాగూర్, డాక్టర్ చార్లీ, డాక్టర్ సుందరయ్య, అజిత్ హరికృష్ణ, రషీద్, ఎన్ఎస్ఎస్ పిఓ అడపాల ప్రసాదరావు, చాంప్ల, సత్యనారాయణ, వేముల రవీందర్, గొడుగు సోమన్న, నాగేశ్వరావు, శ్రీనివాస్, స్రవంతి, నాన్‌టీచింగ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, సిద్దు, విద్యార్థులు, తదితరులున్నారు.

# సత్తార్‌మియా సేవలు మరువలేనివి

గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ప్రజల, రైతు, వ్యవసాయ కార్మికుల, కూలీల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తు సిపిఎం పార్టికి సత్తార్‌మియా చేసిన సేవలు మరువ లేనవని సిపిఎం మండలకార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎంపార్టి మొదటితరం నాయకులు సత్తార్‌మియా 7వ,వర్థంతి సందర్బంగా స్థానిక మంగపతిరావు భవన్‌లో మండల కమిటి ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ముస్లీంమైనార్టి సాధారణ కుటుంబంలో జన్మించి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పార్టిశాఖ సమావేశాలకు గ్రామాలకు సైకిల్‌మీద వెళ్ళి పార్టి నిబంధనలకు కట్టుబడి పార్టివిధివిధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళారని కొనియాడారు. మండలంలో అమరులైన ఐతపు మంగపతిరావు, తాళ్ళూరి నరసిహరావు, అలవాలసుభద్రమ్మ, మోత్కూరి రాఘవులు, గంగావత్ బాల్యబాలు, వేజేళ్ళసైదులురావు, అక్కినేని లక్ష్మీనారాయణ, గురవయ్య, చిలకసత్యం, పోటు వీరభద్రం, ఇస్లావత్ రావూజిలతో పాటు ఇప్పటికి ఉద్యమాల్లో పాల్గొంటున్న సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, పాలడుగు



బాస్కర్, వంగూరి ఆరములు, తాళపల్లికృష్ణ, మచ్చరంగయ్య, పి.సోమయ్య, భాషాబాయ్ వీరందరికి సత్తార్‌మియా సహచరుడుగాను, కొంతమందికి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భూక్య హరినాయక్, కందునూరి ఈశ్వరలింగం, బాగం లోకేశ్వరావు, కందునూరి ఉమా మహేశ్వరావు, మౌలానా, గుండేటి వీరభద్రం, శంకర్, ఎస్‌నాగరాజు, కోటయ్య, రాంబాబు, తదిరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్ పట్టివేత

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

అక్రమంగా నిలువచేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.అందిన సమాచారం మేరకు మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో తనిఖీలు చేశామన్నారు.అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టుకోవడం జరిగిందన్నారు.కొమ్మ శివ అను వ్యక్తి ఇంటి ఆవరణలో నుండి 35 క్వింటల్‌ల బియ్యం స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త



గూడూరు-నర్సంపేట జాతీయ రహదారిపై మండలంలోని మర్రివిఎట్ట గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి అదే గ్రామానికి చెందిన ధనసరి వెంకన్న (40) అనే రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెంకన్న తన వ్యవసాయ భూమి వద్దకు ఇంటి నుండి సైకిల్‌పై వెళుతున్న క్రమంలో గూడూరు నుండి నర్సంపేట వైపు వెళుతున్న తెలుపు రంగు కారు ఒకటి వేగంగా వెనకవైపు నుండి సైకిల్‌ను ఢీకొట్టిందని, ఈ సంఘటనలో వెంకన్న సైకిల్‌తో సహా కింద పడిపోగా అతని తలకు తీవ్రగాయాలయ్యాయని ఎస్ఐ నగేష్ తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారిపై తమ గ్రామం వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ గ్రామస్తులు మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామస్తులు కొద్ది సేపు రహదారిపై నిరసన తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడ ఆగస్టు 6 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి సమయపాలన పాటించాలని మహబుబాబాద్ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రమీల సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖి చేశారు.అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం లేదని ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలను గుర్తించి డెలివరీ సమయం ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించాలని సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పలు సూచలను ఇస్తూ అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో మండల వైద్యాధికారి శివ, హెచ్‌ఈ గీత,శ్రీనివాస్,ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మృతుడు మెకానిక్ కుటుంబానికి పోలీస్ ఆర్థికచేయూత

గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:



ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన బైక్‌మెకానిక్ వల్లపుదాసు యుగేందర్ కుటుంబా నికి గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, గార్ల ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్,లు ఆర్థిక చేయూత అందించి నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచారు. మృతుడి కుటుంబం స్థితిగతులు తెలుసుకొని మానవత్వం, సమాజ సేవలో తమవంతుగా మంగళవారం మండలకేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీలోని వారికుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయంగా 10,000రూపాయలు నగదు తోపాటు 50కేజీలబియ్యం,నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించి సమాజంలో మానవత్వం నిలిచియే ఉందని నిరూపించారు. అధైర్యపడోద్దని ధైర్యంగా కుటుంబాన్ని నడుపుకోవాలని ఈసందర్భంగా కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఆర్థిక సహాయం అందించినందుకు మృతుడి కుటుంబ సభ్యులు సిఐ, ఎస్సై,లకు మనసారా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడుతాయని, రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిని కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి... మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి మరువలేనివని, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించాలనా ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాదనలో ఆచార్య జయశంకర్ పాత్ర తెలంగాణ యావత్తు సమాజం ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుందని ఆయన తెలిపారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని తెలిపారు. స్వరాష్ట్ర సాదనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 29 అడుగులకు చేరిన పాకాల నీటిమట్టం



ఖానాపురం, ఆగస్టు 6,ప్రభాతవార్త

జిల్లాలోనే ధాన్యగారంగా పేరుగాంచిన పాకాల సరస్సు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల 29 అడుగులకు నీటి మట్టం చేరుకోని నిండు కుండల మారింది.మత్తడికి మరో ఫీట్ నీళ్ల వచ్చినట్లుయితే మత్తడి పడుతుంది.పాకాల మత్తడి దృశ్యాన్ని చూసేందుకు పర్యాటకుల తాకిడి ఎక్కువైంది.పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా ఎస్సై రఘుపతి హెచ్చరిక బోర్డులను సరస్సు ప్రాంతం వద్ద ఏర్పాటు చేశారు.

## రిటైర్డ్ బొగ్గు గని కార్మికులకు శుభవార్త పెరిగిన గ్రాట్యూటిని అమలు చేయాలని కోర్టు ఆదేశాలు

భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో రిటైర్డ్ అయిన బొగ్గు గని కార్మికులకు జనవరి 2016 నుండి గ్రాట్యూటి సీలింగ్‌ను రూ. 20 లక్షలకు పెంచుతూ డిల్లీ హైకోర్టు తీర్పు ఇవ్వటంతో ఆ రంగంలో పనిచేస్తున్న సుమారు లక్ష మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. డిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశంలోని పలు రాష్ట్రాల్లో గల బొగ్గు కంపనీలు అమలు చేస్తే రిటైర్డ్ పొందిన కార్మికులకు ఆర్థిక ప్రయోజనం పొందుతారు. డిల్లీ హైకోర్టు ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొంది గెజిట్ కూడా వచ్చినా రూ. 20 లక్షల గ్రాట్యూటిని 1 జనవరి 2016 నుండి అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. డిల్లీ హైకోర్టు వాదనలు విన్న తర్వాత రీ కన్సిడర్ చేయాలని, కటాఫ్ తేదీని 23.03.2018కి బదులు 01.01.2016గా పరగణించాలని పేర్కొన్నారు. దీంతో 01.01.2016 నుండి గ్రాట్యూటిని రూ. 20 లక్షలకు పెంచి అమలు చేయాల్సి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2018 నుండి ఉండటం వలన చాలా మంది పదో వేతన ఒప్పందం పరిధిలోని వారు నష్టపోయే ప్రమాదమున్నందున హైకోర్టు తీర్పుతో రిటైర్డ్ కార్మికులకు 2014 నుండి అమలు జరిగితే ప్రయోజనం చేకూరనుంది.

## జయశంకర్ సర్ సేవలు చిరస్మరణీయం

### భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు అన్నారు. మంగళవారం ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ సంపత్‌రావు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ...తెలంగాణ భావాజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ జీవితం అందరికి స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రజలు ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ రత్నం, సీసీ ఫసియొద్దిన్ జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కేసులు లేని ఈవీఎంల రిలీజ్



### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు చెందిన 14-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లపై ఎలాంటి కేసులు లేనందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిలీజ్ చేయడం జరిగిందని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ 14-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నందున ఎన్నికలు నిర్వహించిన ఈవీఎంలపై ఎలాంటి కోర్టుకేసులు లేనందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆ ఈవీఎంలను తదుపరి రాబోయే ఎన్నికల్లో వినియోగించుకునేందుకు రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు 15-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నందున పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించిన ఆ ఈవీఎంలపై కోర్టుకేసు ఉండడంతో పరిష్కారం అనంతరం ఈవీఎంలను రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కిష్టయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

హన్మకొండ, ఆగస్టు06, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని జయశంకర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాక్డే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.అనంతరం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



మాట్లాడుతూ తెలంగాణ గురించి అనేక నివేదికలు వెలువడించిన వ్యక్తి అని తెలంగాణలో జరిగిన ఆకలి చావులు,రైతుల ఆత్మహత్యలు మీద తెలంగాణ వెనుకబాటు తనం,తెలంగాణ నీటి వనరులపై నియామాకాల మీద నిధుల మీద విస్తృతంగా పరిశోధనలు చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జయశంకర్ 90 జన్మదినోత్సవం అధికారికంగా మంగళవారం జరుపుకుంటున్నట్లు తెలిపారు.వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు.జయశంకర్ సార్ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో వెంకటేష్ మరియు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...

బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, రంజిత్‌రావు, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్లు జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.










## గురుకులంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమ పితామహుడు, సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను కాటారం గిరిజన బాలుర గురుకుల కళశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ మాట్లాడుతూ..జయశంకర్ సార్ గొప్పతనాన్ని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్ పాత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస్, అధ్యాపక ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుండి పాలిటెక్నిక్ స్పాట్ అడ్మీషన్స్

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని పాలిటెక్నిక్ కళశాలలో రేపటి నుండి అనగా 8వ తేదీ గురువారం నుండి 11వ తేదీ వరకు స్పాట్ అడ్మీషన్‌లకు దరఖాస్తులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ యం.రాజ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కళశాలలో సీట్ల కాళీల వివరాల కోసం సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. అడ్మిషన్‌లకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**-కస్తూరిభాలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చేసిన కృషిని కొనియాడారు. ప్రిన్సిపాల్ చల్ల సునీతతో పాటు ఉపాధ్యాయులు సరిత, అరుణ, విజయ, నళిని, లక్ష్మి, స్వప్న, సుజాత, కవిత, పిఇటి రాజేశ్వరి, ఏఎన్ఎం లక్ష్మి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పచ్చదనంపై 19వ వార్డులో అవగాహన ర్యాలీ

*భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పచ్చదనం కార్యక్రమంపై పట్టణంలోని 19వ వార్డులో కౌన్సిలర్ కుర్మిళ్ల రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం, హరితహారం వంటి కార్యక్రమాలను చేపట్టడం వలన కాలనీలోని పరిసరాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్లాస్టిక్ రహిత సమాజంగా ఉండాలని కోరారు. దోమల నివారణకు బహిరంగ ప్రదేశాల్లో దోమల నుండి రక్షణ కోసం బహిరంగ ప్రదేశాల్లో చెత్తను తొలగించటం జరుగుతుందన్నారు. పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉండటం కోసం పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరారు. ఈనెల 9 వరకు జరిగే స్వచ్ఛత కార్యక్రమంలో కాలనీ వాసులు సహకరించి మొక్కలను నాటాలని కోరారు. మున్సిపాలిటి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, ఆయా, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 11 కేవీ జంగేడు ఫీడర్‌పై మరమ్మత్తులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాకు బుధవారం అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ కే విశ్వాస్‌రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11.30 వరకు మరమ్మత్తు పనులు చేపడుతున్నందున జంగేడు, వేషాలపల్లి, భాస్కర్‌గడ్డ, డబుల్‌బెడ్ రూం ఇండ్ల ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జయంతి వేడుకల్లో మాజీ ఎంఎల్ఎ


*భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడు తెలంగాణ వాదంను ప్రపంచంకు వినిపించిన మహాజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్‌లు నూనే రాజు, నాయకులు కటకం జనార్ధన్, మందల రవీందర్‌రెడ్డి, చుక్కల బాలరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జయంతి వేడుకల్లో టీబీజీకేఎస్ నాయకులు

*భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడు తెలంగాణ వాదంను ప్రపంచంకు వినిపించిన మహాజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య పట్టణంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేటికే 6 గని ఫిట్ కార్యదర్శి కాగితపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

*భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త*

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంకు ఏరియా ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ అధ్యక్షత వహించగా గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ కత్తుల వంతెన మీద కవాతు చేసిన గద్దర్ పీడిత వర్గాల గొంతుకగా నిలిచారని పాటనే ఆస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమంలో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారని కొనియాడారు. విప్లవోద్యమం, దళితోద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో అగ్గిగళంతో యుద్ధం చేశారని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్ అని అన్నారు. అనునిత్యం పోరాడిన గద్దరన్నను స్మరించుకోవటం మనందరికి కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, నాయకులు తిరుపతిరెడ్డి, దాసరి రమేష్, హైతబాబు, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, శ్రీధర్, చల్లగురుగుల సంజీవ్, జయశంకర్, వెంకటేష్, మదుకర్ తదితరులు పాల్గొన్నారు.



## అరుణాచల ఆర్టీసీ విబిఓ చంద్రమౌళికి సన్మానం

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ సరికొత్త విధానాలతో దూసూకెళ్తున్న తరుణంలో అరుణాచల గిరి ప్రదక్షిణ బస్సు టూర్ ప్యాకేజిని సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఆర్టీసీ కండక్టర్ విబిఓ వేల్పుల చంద్రమౌళిని ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఘనంగా సత్కరించారు. జులై నెలలో పౌర్ణమి సందర్బంగా అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రవేశపెట్టిన ప్రత్యేక టూర్ ప్యాకేజీలో భక్తుల చేత అత్యధికంగా టికెట్లు బుకింగ్ చేసి, యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని, సరక్షితంగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు తిరిగి చేర్చినందుకుగాను ఆర్టీసీ కండక్టర్ వేల్పుల చంద్రమౌళి కర్తవ్య పాత్రను గర్తించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్,డిప్యూటి రీజినల్ మేనేజర్‌లు మంగళవారం కరీంనగర్ కేంద్ర కార్యాలయం సమావేశం మందిరంలో చంద్రమౌళిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా తన విధి నిర్వహణలో భాగంగా విద్యుక్త ధర్యంగా భావించి ప్రయాణికుల అరుణాచల గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీని సమర్థవంతంగా నిర్వర్తించేందుకు, ఆ దేవుడే నాకు ప్రత్యక్ష శక్తిని ప్రసాధించారని, ఆర్టీసీ సంస్థకు రుణపడి ఉంటానని కండక్టర్ విబిఓ చంద్రమౌళి అన్నారు.

## పాఖాల చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

*గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:*



యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీ పరిధి గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి సరియైన రహదారి మార్గం లేక యేండ్ల తరబడి అనేకకష్ట నష్టాల పాల వుతున్నారని ఇప్పటికైనా పాఖాలచెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిజెపి మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, జిల్లా కిసాన్ మోర్చాఅధ్యక్షులు శ్రీనివాస్, జిల్లామహిళా మోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి,లు డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిజెపిమండల కమిటి ఆధ్వర్యంలో వరదనీటిలో నిలబడి ఆందోళన నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలం మొదలైతే చాలు గ్రామాల ప్రజల కష్టాలు మొదలైనట్లేనని, మూడు నెలల పాటు అత్యవసర సమయాల్లో మండల కేంద్రానికి రావాలంటే వేరే మార్గం లేకపోయినా రైల్వేబ్రిడ్జి మీదుగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడిచిరావాల్సిన దుస్థితిని రాష్ట్రప్రభుత్వాలు గుర్తెరగడం లేదని, ప్రభుత్వాలు మారుతున్నా వారి జీవితాలు మారడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే ప్రణాళికలు వేసి నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి గ్రామాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు జంపాలశ్రీను, మండల జనరల్‌సెక్రటరీ గుగులోత్ దేవా, అజ్మిరరాము, మండల గిరిజనమోర్చా అధ్యక్షులు వీర్యానాయక్, హరి, శివకృష్ణ, తదితరులున్నారు.

## జయశంకర్ సార్ జయంతి వేడుకలు

*గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమస్పూర్తిదాత, తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడులకు మండలంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించడానికి ఆయన చేసిన పోరాట ఉద్యమాలను గుర్తుచేస్తు ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పానుగంటి రాధాకృష్ణ, షఫీయుద్దిన్, తాళ్ళూరలి రవీందర్, యాకూబ్‌పాష, చిలివేరు చంద్రశేఖర్, తదితరులున్నారు.

**కాంగ్రెస్‌పార్టి ఘననివాలి:**కాంగ్రెస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి ఒశ్రీశక్తి జాతీయ అవార్డు గ్రహీత షంషాద్‌బేగం, నాయకులు సత్యనారాయణరెడ్డి,లతో కలిసి పూలమా లలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించ డానికి వారు చేసిన ఉద్యమాలు పోరాటాలు విద్యార్థులను ముందు కు నడిపించిన తీరు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మరవ బోరని ఆయన చేసిన కృషి, సేవలను కొనియాడారు. జర్పుల పృద్విరాజ్, యాకూబ్‌పాష, బాబులాల్, తదతరులున్నారు.

# నా కుమారుని మృతిపై విచారణ చేపట్టి కారుకులైన వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలి

## మృతుని తండ్రి

## కొల్లూరి నాగరాజు



పర్వతగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త

నా కుమారుడు అయినా కొల్లూరి రేవంత్ కుమార్ (28) మృతిపై విచారణ చేపట్టి, మృతికి కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాలానగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్‌ను మృతుని తండ్రి కొల్లూరి నాగరాజు కోరారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌కు దరఖాస్తు చేసుకొని గతంలో జరిగిన సంఘటనలు విన్నవించుకోనైది. ఈ సందర్భంగా మృతుని తండ్రి కొల్లూరి నాగరాజు మీడియాతో మాట్లాడుతూ నా కుమారుడు కొల్లూరి రేవంత్ కుమార్ అను అతను సుమారు 7 సంవత్సరాల నుండి బీరప్ప నగర్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్‌లో సువెంక్ గ్యాస్ ఏజెన్సీలో పని చేస్తున్నాడన్నారు. అదే గ్యాస్ ఏజెన్సీలో గల ఆఫీసు రూములో ఉంటున్నాడన్నారు. ఇదే క్రమంలో నాకు తేదీ 08-06-2024 రోజున ఉదయం గం.3.40నిమిషాల సమయంలో ఇదే గ్యాస్ ఏజెన్సీలో పనిచేసే ఎరబోయిన రాజు ఫోన్ చేసి నా కుమారునికి బాలానగర్ హెచ్ఏఎల్ గేట్ నెంబర్-2 దగ్గర యాక్సిడెంట్ జరిగింది అని, వెంటనేబయలుదేరి రమ్మని చెప్పాడన్నారు. వెంటనే నేను, నా కుటుంబ సభ్యులము నా దగ్గర బంధువు ఆకారుపు రాములతో కలిసి హైదరాబాద్‌కు తేదీ 08-06-2024రోజున ఉదయం అందాజా 9గంటలకు చేరుకోగా నా కుమారుడు షాపూర్ నగర్‌లోని రామ్‌రాజ్ హాస్పిటల్‌లో కోమాలో ఉండిపోయి, వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నాడని తెలిపాడన్నారు. అక్కడి నుండి నా కుమారున్ని మెరుగైన వైద్యం కోసం తేదీ 14-06-2024 రోజున పంజాగుట్టలోని నిమ్స్ హాస్పటల్‌కు తీసుకొని పోయి చికిత్స చేయించుచుండగా నా కుమారుడు కొల్లూరి రేవంత్ కుమార్ 24-06-2024రోజున ఉదయం గం.6:42నిమిషాలకు మృతిచెందారన్నారు. నా కుమారుడు బృతి చెందిన విషయంలో పుల్లూరి రమేష్, ఎర్రబెల్లి రామ్మోహన్ రావు, ఎర్రబెల్లి ప్రభాకర్ అను వారి మీద అనుమానం కలదన్నారు. వీరు నా కుమారుడ్ని మాటిమాటికి మానసికంగా ఇబ్బందులు పెట్టేవారని నా కుమారుడు మీ ఇంటికి వచ్చినప్పుడు చెప్పాడని, అందువల్లనే నాకు వారి మీద అనుమానం ఉందని, అలాగే చరణ్ అనే అతనిపై కూడా అనుమానం ఉందని తెలిపాడు, కావున నా కుమారుని మృతి మీద విచారణ జరిపి, అతని మృతికి కారణమైన వారి మీద చట్టరీత్యా తగు చర్యలు గౌకొనగలరని మృతుని తండ్రి కొల్లూరి నాగరాజు కోరారు.

# నక్షత్ర దీక్ష చేపట్టిన మంత్రి పొన్నం

## -వీరభద్రుని ఆశీస్సులతో మంత్రి పదవి: మంత్రి పొన్నం

## -దీక్ష స్వాములకు మంత్రి అన్నదానం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కొత్తకొండ వీరభద్ర దేవాలయంలో నక్షత్ర దీక్ష మంత్రి పొన్నం ప్రపభాకర్ స్వీకరించారు. మంగళవారం ఆలయ ఈఓ కిషన్ రావు ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి వీరభద్రుని ప్రత్యేక పూజలు జరిపి ఆలయ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని సందర్శించి మోక్కులు చెల్లించుకుని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వీరభద్రుని మాల ధరించి నక్షత్ర దీక్ష చేపడతానని అన్నారు. వీరభద్రుడు మొక్కులు తీర్చుకొని మాల ధరించానని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా పసిడి పంటలు పండించుకుని సుఖసంతోషాలతో ఉండాలని వీరభద్రుని వేడుకున్నానని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, కొలుగూరి రాజు, ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, పిడిశెట్టి కనకయ్య, దస్తరి కిషోర్, వల్లపు సుధాకర్, పొన్నాల మురళి, కవ్వంపల్లి స్వర్ణలత, స్రవంతి, శారద, మంజుల, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డీలక్స్ మహిళా ప్రయాణికులకు బహుమతుల ప్రధానం

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఆర్టీసీ డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేసినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను తెలిపారు. మంగళవారం హన్మకొండ బస్టాండ్‌లో హనుమకొండ, వరంగల్ 1, వరంగల్ 2 డిపోలకు సంబంధించిన డీలక్స్ బస్సుల మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించి మాట్లాడుతూ డీలక్స్ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతి 15రోజులకు ఒకసారి ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీని మరింతగా ఆదరించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన కోరారు. మూడు డిపోలకు సంబంధించిన 9మంది మహిళా ప్రయాణికులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. డీలక్స్ బస్సులో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా బహుమతులు పొందిన హనుమకొండ కుమార్, పల్లికి చెందిన ప్రయాణికురాలు గీతకు ఈ సందర్భంగా ఆయన బహుమతిని అందజేశార. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కే భాను కిరణ్, వరంగల్ 2 డిపో మేనేజర్ వీ.జ్యోత్స్న, హనుమకొండ బస్టాండ్ ఏఎంటి టి స్వామి, ట్రాఫిక్ సూపర్వైజర్స్ నజియా సుల్తానా, జ్యోత్స్న, హన్మకొండ డిపో మెకానికల్ సూపర్వేజర్ వి చంద్రశేఖర్, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

రాయపర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త :

రాయపర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ స్ఫూరినత ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మండల సీనియర్ నాయకులు కందికట్ల రాజయ్య, దేదావత్‌రామ, బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, కోల పవన్, కంతుల కొమురయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనది

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :



ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనది అని న్యూఢిల్లీ సీనియర్ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ ఎస్.వెంకట్‌నారాయణ్ అన్నారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో డాక్టర్ కె.జయశంకర్ జయంతి పురస్కరించుకుని కేయూ డాక్టర్ కె.జయశంకర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ కె జయశంకర్ 12వ ఎండోమెంట్ లెక్చర్ కార్యక్రమంలో ఫెడరలిజం ఇన్ ఇండియా అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. డాక్టర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అదే స్ఫూర్తి స్వాతంత్రం వచ్చిన తరువాత 565స్వదేశీ సంస్థానాల విలీనంకు బాట వేసింది అందులో నిజాం పాలనలో ఉన్న తెలంగాణ కూడా అని అన్నారు. ట్రస్టు చైర్మన్ ఆచార్య ఎన్.లింగమూర్తి, వైస్‌చైర్మన్ ఆచార్య ఎ.శంకరయ్య, డాక్టర్ బండాప్రకాష్, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి జయశంకర్ స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.బి.రమ, డా.సుకుమారి, డా.నవీన్, డా.చిర్రరాజు, పుల్లురి సుధాకర్ అనితరెడ్డి పాల్గొన్నారు.

# ఈనెల 17న ఆరవ సెమిస్టర్ విద్యార్థులకు ఇన్స్టాంట్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :

కేయూ డిగ్రీ (థియరీ) పరీక్షలో ఆరవ సెమిస్టర్‌లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 17న మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయని దీనికి సంబంధించిన ఫీజు నోటిఫికేషన్ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.తిరుమల దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీలోపు సంబంధిత కళాశాలలో చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :

మణుగూరు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జడ్పీసీఈవో చంద్రశేఖర్‌రావు, స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ అలీమ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోతులనడమ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

## -ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కలు నాటాలి: ఎర్రోళ్ల చైతన్య

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలం కోతులనడమ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామపంచాయతీ వద్ద మొక్కలు నాటి వాటి మీద అవగాహన కల్పించడం జరిగిందని చైతన్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎంపీఓ గజ్జల విమల, అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్క నాటటితే అదే వృక్షమై ఫలాలతో పాటు మనకు వాతావరణ సమతుల్యతకి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సంతాజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సురేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ సుభాష్, ఏంఈఓ ఉమా, స్పెషల్ ఆఫీసర్ సారంగపాణి, గ్రామ కార్యదర్శి లావణ్య, ఆశా వర్కర్, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు కల్పించాలి

## - మణుగూరు ఏరియా ఎస్వోటూ

## జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో షరతులు లేకుండా పైరవీలకు తావివ్వకుండా ధరఖాస్తు చేసుకున్న ప్రతి అండర్‌గ్రౌండ్ జనరల్‌మజ్దూర్ కార్మికునికి సర్ఫేస్ పదోన్నతి కల్పించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# అధికారులు,సిబ్బంది తలోదారి...పట్టించుకోని పాలకవర్గం

**-పురపాలకపై కలెక్టర్ దృష్టి సారించేనా..?**

పరకాల-ప్రభాతవార్త:

పరకాల పురపాలన గాడి తప్పుతుంది.అనేక కారణాలతో మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా తయారైంది.పట్టణంలో మళ్లీ పందులు స్వైర విహారం చేసి స్వచ్ఛతకు మచ్చ తెస్తున్నాయి.పురపాలక సంఘంలోని అధికారులు సిబ్బంది తలోదారిగా ఉన్నారు.పరకాల పురపాలక సంఘంలోని పాలకవర్గం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య పరకాల పురపాలక సంఘంపై దృష్టి సారిస్తేనే మళ్లీ గాడి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.అంతేకాకుండా పట్టణ అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయి.

**పరకాలలో ఎక్కడ చూసినా సమస్యలే...**

పరకాలలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ



చూసిన సమస్యలే కనిపిస్తున్నాయి.ప్రధానంగా మమతా నగర్, శ్రీనివాస్ కాలనీ, మాదారం, ఆకుల వాడ లాంటి అనేక ప్రాంతాల్లో సిసి రోడ్లు మురుకు కాలువలు లేవు.దీంతో పాటు అనేక ఖాళీ స్థలాల్లో నీటి నిలువలు పెరిగిపోయాయి.ఈ ప్రాంతాల్లో నిధులు వెచ్చించి నిర్మాణాలు చేయకపోవడమే కాకుండా ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలు ఉన్న స్థలాల యజమానులకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వడం లేదు.వీటితో దోమలు స్వైర విహారం చేసి పట్టణ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు.పేద మధ్య తరగతి ప్రజలు వేలాది రూపాయలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖర్చు చేస్తున్నారు.దీనికి ప్రధానంగా మున్సిపల్ కారమని ప్రజలు ఆరోపిస్తున్నారు.గతంలో అప్పటి అధికారులు ఎంతో శ్రమించి పట్టణంనుంచి పందులను,కుక్కలను దూరం చేశారు.కానీ ప్రస్తుతం పందులు,కుక్కలు పట్టణంలో స్వైర విహారం చేస్తున్నాయి.మున్సిపాలిటీలో విలీనమైన సీతారాంపురం,రాజీపేట ప్రాంతాల్లోని పందుల సంచారం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది.పరకాల పట్టణ స్వచ్ఛతకు స్ఫూర్తిగా నిలుస్తూ ర్యాంకులు సాధించిన ఈ పరకాల ప్రస్తుతం పూర్తిగా వెనుకబడిపోయింది. అంతేకాకుండా చెత్త సేకరణ వ్యవస్థ కూడా గాడి తప్పుతుంది.ప్రధాన వీధుల్లో విధిదీపాలు సైతం వెలగడం లేదు.పట్టణ శివారు ప్రాంతాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి.ఇలాంటి అనేక సమస్యలతో పరకాల తల్లడిల్లుతోంది.

# సమన్యాయం వర్గీకరణతోనే సాధ్యం

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**

పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునే ఇవ్వడం చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీల వర్గీకరణ కోసం 30ఏళ్లుగా మందకృష్ణ మాదిగ అలు పెరగని పోరాటం చేశారని కొనియాడారు.ఏనాటికైనా ధర్మం



గెలుస్తుందన్నదానికి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడం పట్ల ధర్మం గెలిచిందన్నారు.ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్సీలకు సమన్యాయం జరిగే వరకు పోరాటం చేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు.ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎంతోమంది అసువులు బాసరని ఆవేదన వ్యక్తం చేశారు.వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బ తీసేందుకు ఎన్ని కుట్రలు కుతంత్రాల చేసిన వెనుకడుగు వేయకుండా ఉద్యమాలు చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కే చెందిందన్నారు.మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ బాటలోనే అనేక ఉద్యమాలు సంఘాలు ఆవిర్భవించాయన్నారు.వర్గీకరణ అంశం రాష్ట్రాలకు సుప్రీకం కోర్టు అధికారాలు ఇవ్వడం శుభపరిణామమని శంకర్ పేర్కొన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వెలువడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు పూర్తి సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతు తెలిపిన విషయాన్ని ఏకు శంకర్ గుర్తు చేశారు.

# ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు మరువలేనివి

**-మున్సిపల్ ఛైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ అని మున్సిపల్ ఛైర్మన్ సోదా అనిత రామకృష్ణ కొనియాడారు. మంగళవారం ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు సిబ్బందితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తితో రగిలించారన్నారు. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలకుల వల్ల అణగారిపోయి అభివృద్ధికి చోచుకోకుండా ఉందని వారి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో మన నీళ్లు, మన నిధులు, మన ఉద్యోగాలు కావాలని, కోరుకున్న వ్యక్తులలో మొదటి వ్యక్తి జయశంకర్‌సార్ అని కొనియాడారు. జీవితమంతా తెలంగాణ కోసమే బ్రతికి తెలంగాణ కోసమే కలలు కంటూ తెలంగాణ సాధనకై అహర్నిషలు కృషి చేసి తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి నిధులు, నియమకాల్లో తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను తన మేదో శక్తితో తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి తెలంగాణ జాతిని జాగృతపరిచిన మేధావి



కొతతపల్లి జయశంకర్‌సార్ అని ఆయన కలలు కన్న తెలంగాణ రాష్ట్ర సాధన కల సాకారం అయ్యే నాటికి ఆ మహానుభావుడు లేకపోవడం విచారకరమని అయినప్పటికీ యువత ఆ మహానుబావుడు కలలు కన్న ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ ఛైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-చివరి శ్వాస వరకు పోరాడిన మహావ్యక్తి ప్రొఫేసర్ జయశంకర్‌సార్...**

తెలంగాణ సాధనలో నీళ్లు, నిధులు, నియమకాలపై చివరి శ్వాసవరకు ఉద్యమం పోరాటం చేసిన మహావ్యక్తి ప్రొఫేసర్ జయశంకర్ సార్ అని పరకాల ఎంపిడివో పెద్ది అంజనేయులు అన్నారు. మంగళవారం జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంత కర్తగా పిలువబడే ప్రొఫేసర్ జయశంకర్‌సారు ఎటువంటి పదవులు ఆశించకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమించారని ఆయన కొనయాడారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పోరాడడు. ఉద్యమ భావాజాలాన్ని వ్యాప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితన్ని అంకితం చేసిన ప్రొఫేసర్ జయశంకర్‌సార్‌ని స్మరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీవో ఇందిర, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత, టైపిస్ట్ మసూద్‌అలి, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, అనిత తదితరులు పాల్గొన్నారు.

**ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి....**

తెలంగాణ జాతిపిత, సిద్దాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫేసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన సంకల్పాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరిచిపోదన్నారు. తెలంగాణ సిద్దాంతకర్తగా, ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫేసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సర్దార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎంగా లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి రామగుండం డివిజన్ 1 జనరల్ మెనేజర్‌గా లలిత్ కుమార్ నియమితులయ్యారు. మణుగూర్ నుంచి ఆర్జీ 1 జిఎంగా ఆయన బదిలీ



అయ్యారు. గతంలో అండర్ మెనేజర్, సేఫ్టీ ఆఫీసర్ తదితర అధికారిగా ఆయన ఆర్జీ 1 ఏరియాలో బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న జిఎం చింతల శ్రీనివాస్ కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయానికి సేఫ్టీ జిఎంగా బదిలీ అయ్యారు. సింగరేణి సంస్థలో కార్పొరేట్ కార్యాలయం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఉండగా ఆర్జీ 1 ఏరియా ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. రాజకీయాలు, కార్మిక సంఘాల ప్రధాన కార్యాలయాలు, నాయకులకు కేంద్రంగా ఉన్న ఆర్జీ 1లో జిఎంగా బాధ్యతలు స్వీకరించడం కొంత మేరకు ఛాలెంజ్‌గానే ఉంటుంది. సింగరేణి సంస్థలో ఆర్జీ 1 జిఎం అంటే కూడా ఒక ప్రత్యేకత కూడా ఉంటుంది. గతంలో ఇక్కడ పరిచయాలు ఉన్న లలిత్ కుమార్ ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది అందరూ అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## పిఈటి సంఘం జిల్లా అధ్యక్షునిగా సురేందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఎ.సురేష్, కె.శ్రీనివాస్ వ్యవహరించారు. నూతన జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ వేల్పుల





సురేందర్, ఎఎస్ (పిడి జడ్పి ఉన్నత పాఠశాల అప్పన్నపేట), ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేష్ (పిఈటి జడ్పిహెచ్ఎస్, తెలుకుంట), ఉపాధ్యక్షులుగా ఎం.సమ్మయ్య, సదయ్య, వి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా ఎండి.జావిద్, టి.ప్రణయ్, జె.శ్రీవిష్ణు, ఆర్థిక కార్యదర్శిగా సిహెచ్.శైలజ (పిడి), కార్యవర్గ సభ్యులుగా టి.సౌజన్య, బి.కుమారస్వామి, పి.కవిత ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో సంఘం బలోపేతం కోసం, వ్యాయామ ఉపాధ్యాయులు హక్కుల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం కృషి చేసిన మహానీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ అని అడిషనల్ కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను విద్యార్థి దశ నుంచి వాటిపై పోరాటం చేశారని, 1952 ముల్కీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకించిన దేశాలి అని, మలి దశలో తెలంగాన ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రలు గూర్చి తెలంగాణ ప్రముఖ సిద్ధాంతకర్త అని, తెలంగాణ జాతిపిత అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు రవీందర్, కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, మాట్లాడారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జినుకల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్ ఉన్నారు.

